# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 14 సెప్టెంబర్2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## హైదరాబాద్ ను ఇండోర్ తరహాలో అద్భుతమైన క్లీన్ సిటీగా

ప్రజా గొంతుక డెస్క్





గ్రేటర్ హైదరాబాద్ ను ఇండోర్ తరహాలో అద్భుతమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అధికారులు ఇండోర్ కు వెళ్లి అధ్యయనం చేయాలని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధితో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం కింద చేపట్టిన 811 కిలోమీటర్ల రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల వివరాలతో 15 రోజుల్లోగా తనకు పూర్తి నివేదికను అందించాలని సీఎం ఆదేశించారు. తప్పుడు నివేదికలు ఇస్తే అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రతి ఇంటి నుంచి నిత్యం చెత్త సేకరించేలా పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. అవసరమైతే జీఐఎస్, క్యూ ఆర్ స్కాన్ లాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీలో నిధుల సమీకకరణకు స్పష్టమైన ప్రణాళికలు చేసుకోవాలన్నారు. మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసితులకు పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. ఎక్కడా తమకు అన్యాయం జరిగిందని నిర్వాసితులు బాధ పడకుండా, వారికి భరోసా కల్పించాలని చెప్పారు. అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. చెర్లపల్లి రైల్వే స్టేషన్ అధునీకరిస్తున్నందున, స్టేషన్ ముందు పార్కింగ్, పరిసర ప్రాంతాల నుంచి స్టేషన్ కు చేరుకునే అప్రోచ్ రోడ్లను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. పరిసరాల్లో ఉన్న అటవీ శాఖ భూమిని, పరిశ్రమల విభాగం భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని, అక్కడున్న పరిశ్రమలను మరో చోటికి తరలించాలని చెప్పారు. సమీక్షా సమావేశంలో సీఎం తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ తదితర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విడుదలైన అరవింద్ కేజ్రీవాల్..



ప్రజా గొంతుక డెస్క్

లిక్కర్ స్కాం కేసులో కొంతకాలంగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సాయంత్రం తిహార్ జైలు నుంచి విడుదలయ్యారు. లిక్కర్ స్కాం కేసులో కొంతకాలంగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి విడుదలయ్యారు. దాదాపు అయిదున్నర నెలలపాటు ఆయన జైలులో ఉన్నారు. ఎట్టకేలకు సుప్రీం కోర్టు లో శుక్రవారం ఆయనకు ఊరట లభించింది. సీబీఐ, ఈడీ కేసుల్లో కేజ్రీవాల్కు బెయిల్ మంజూరు చేస్తూ అత్యున్నత ధర్మాసనం తీర్పు వెలువరించింది. కేజ్రీవాల్కు బెయిల్ వచ్చిందనే సంబరాల నడుమ.. ఆప్ నేతలు, కార్యకర్తలు తిహార్ జైలుకు భారీగా చేరుకున్నారు. ఆయన బయటకు రాగానే పూలదండలతో స్వాగతం పలికారు. స్వీట్లు పంచుకుని, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## శ్రీశైలం దేవస్థానానికి అరుదైన రికార్డు..



### లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం..

ప్రజా గొంతుక డెస్క్

శ్రీశైలక్షేత్ర ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, ప్రధానాలయ విస్తీర్ణం, ప్రధానాలయం చుట్టూ ఉన్న అరుదైన శిల్పప్రాకారం, క్షేత్రంలోని ప్రాచీన కట్టడాలు తదితర అంశాల ఆధారంగా శ్రీశైల ఆలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు జాబితాలో చేర్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న దేవస్థానం మరో అరుదైన రికార్డ్ సొంతం చేసుకుంది. శ్రీశైలం ఆలయం విస్తీర్ణం, ఆలయంలోని నంది విగ్రహానికి ఆలయ నిర్వాహణకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు లండన్ సంస్థలో స్థానం సంపాదించుకుంది. ముఖ్యంగా పురాతన సంపద పరంగా, ఆధ్యాత్మికంగా, సాంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక సత్యం అత్యున్నత భాండాగారంతో కూడిన విలువలు గల సజీవ స్వరూపంగా పౌరాణిక ప్రాముఖ్యత కలిగి ఉన్నందుకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో శ్రీశైల ఆలయం నమోదు కాబడింది. దీంతో శ్రీశైలం దేవస్థానానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీకరణ పత్రం వరించింది.

## చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం



ప్రజా గొంతుక డెస్క్

చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యంతో విజయవాడఏమాదిరిగా అతలాకుతలం అయ్యిందో.. అదే తరహాలో ఏలేరు రిజర్వాయర్ రైతులను ముంచేసిందని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో ఏలేరు ముంపు గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం రమణక్కపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. "ఏలేరు రిజర్వాయర్ వాటర్ మేనేజ్మెంట్ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. వరదనీటి నియంత్రణలో పూర్తిగా విఫలయం అయ్యారు. భారీగా వర్షాలు పడతాయని రాష్ట్ర ప్రభుత్వానికి వాతావరణ శాఖ నుంచి ఆగష్టు 31వ తేదీనే సమాచారం అందింది. అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు.. ప్రజలను అప్రమత్తం చేయలేదు. ఇలాంటి అలర్ట్ రాగానే ప్రభుత్వం సమీక్ష చేయాలి. ముందస్తు చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ, హోం, ఇరిగేషన్ సెక్రటరీలతో సమీక్ష జరపాలి. కానీ, చంద్రబాబు కనీసం కలెక్టర్లతో కూడా రివ్యూ చేయలేదు. ఆయనకు ఏమాత్రం మానవతా విలువలు ఉంటే ఒక స్పెషల్ ఆఫీసర్ను నియమించేవారు..వచ్చే వరదకు అనుగుణంగా ఏలేరు రిజర్వాయర్లో ఫ్లడ్ కుషన్ ఉంచుకోవాలి. ప్రభుత్వానికి ఇంత సమాచారం ఉన్నా తగిన చర్యలు తీసుకోలేదు. ఫ్లడ్ కుషన్ మేనేజ్మెంట్ను చేయలేదు. ఏలేరు పూర్తిస్థాయి సామర్థ్యం 24 టీఎంసీలు అయితే, ఆగస్టు 31 నాటికే దాదాపుగా 18 టీఎంసీలు ఉంది. సెప్టెంబరు 1 నాటికి 9,950 క్యూసెక్కుల ఇన్లో ఉంది. ఏలేరు ఔట్లో కాల్వ కెపాసిటీ 14వేల క్యూసెక్కులు కాబట్టి, వచ్చిన నీరు వచ్చినట్టు వదిలేయాలి.

## తెలుగు ప్రజలకు ప్రధానమంత్రి వినాయక నవరాత్రుల గిఫ్ట్

ప్రజా గొంతుక డెస్క్



తెలుగు ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రుల గిఫ్ట్ అందించారు. ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో.. రైలు కనెక్టివిటీని మరింత పెంచుతున్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. వందేభారత్ రైళ్ల పరంపరలో భాగంగా.. మరో రెండు రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయిస్తూ ప్రధాని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే 4 వందేభారత్ రైళ్లు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి సర్వీసులు అందిస్తుండగా.. తాజ 5వ వందేభారత్ రైలును కూడా ప్రధాని కేటాయించారని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ రైలు సికింద్రాబాద్, నాగ్పూర్ మధ్య సేవలు అందించనుంది. ఇదే క్రమంలో విశాఖ, దుర్గ్ (ఛత్తీస్గఢ్) మధ్య మరో వందేభారత్ ట్రైన్ అందుబాటులోకి రానుంది. ఈ రెండు రైళ్లను సెప్టెంబర్ 16న ప్రధానమంత్రి అహ్మదాబాద్ నుంచి లాంచనంగా ప్రారంభించనున్నారు. ఆ రోజు ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా 10 వందేభారత్ ట్రైన్స్కు పచ్చజెండా ఊపనున్నారు.

## పనేమీ లేకపోవడంతో కేంద్రంపై కేటీఆర్ ఆరోపణలు

ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణలో అధికారం కోల్పోవడంతోబీఆర్ఎస్ నేతలు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. పని పాట లేక కేంద్రంలో కేటీఆర్ ఏదో ఒక ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఓడిపోవడంతో కేటీఆర్ ఆందోళనలో ఉన్నారు. అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. హిందీ కూడా నేర్చుకుంటే బాగుంటుంది అని ప్రజలకు ఒక సూచన చేశారు. దాన్ని తప్పు పడుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. పనేమీ లేకపోవడంతో కేంద్రంపై కేటీఆర్ ఏదో ఒక ఆరోపణ చేయాలని ట్వీట్ చేశారు.

# మలిదశ ఉద్యమ కారుల ముందస్తు అరెస్టు

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం:: ప్రతినిధి::షేక్ షాకిర్: హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల అక్రమ అరెస్ట్ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి లను (12-9-2024)అర్ధరాత్రి 11-30గంటలకు ముందస్తు అరెస్టు చేసిన హాలియా పోలీస్ స్టేషన్ సిబ్బంది

# ఆలయానికి విరాళం అందజేసిన చిలుముల సుహాసిని రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గోమారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి 51,000 వేల రూపాయల విరాళని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు పట్టోళ్ళ నారంరెడ్డి,దొంతిరెడ్డి కృష్ణారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.

తెలంగాణా జర్నలిస్ట్ యూనియను. జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్
యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 13. ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారంజిల్లా కేంద్రంలో రహదారి బంగ్లా లొ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వారాలకు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రెషియో ఇవ్వాలని, కుటుంబం లొ ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జి.శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు జి.సత్యనారాయణ,పి రమేష్ పాల్గొన్నారు

# భరత్ నగర్ టు లక్ష్మి గణపతి వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఏడవ వార్డు భరత్ నగర్ 2 లక్ష్మీ గణపతి వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు అనంతరం లడ్డు కలశం దేవుడి వస్త్రాలు వేలంపాట పాడినారు విగ్రహం దాత సూరం కిష్టయ్య కుటుంబం వేలంపాటలో లడ్డు 5716 రూపాయలు కలిశం 3616 రూపాయలకు పాడినారు అలాగే దేవుడి వస్త్రాలు జేకాన వెంకన్న 1016 రూపాయలకు పాడినారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పోలం సత్యం కమిటీ మెంబర్స్ ప్రెసిడెంట్ పూసాల వెంకటరత్నం సెక్రటరీ నడిపెల్లి సనత్ రావు చింతల రవి ప్రభాకర్ వేముల సత్యం బాపన్న మొగిలి శంకర్ కిష్టయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించినారు

# కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో కంపౌన్ గడ్డ కాలనీలో కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద కార్యక్రమానికి బియ్యం దాతలు ముడిపూరి లక్ష్మారెడ్డి యశోద దంపతులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కృషి యూత్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం రోజున అన్న ప్రసాద్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గణపతి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

/ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రదాన కార్యదర్శి ఎండి ఖలీల్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరోవ ఆవిర్భావ దినోత్సవ సందర్భం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల చైతన్యాత్రను నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్ మాట్లాడుతూ ఉద్యమకారులకు దక్కాల్సినటువంటి హక్కులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేస్తూ ఈ యొక్క చైతన్య యాత్రను ప్రారంభించడం జరిగింది.దీనిలో భాగంగా 15.9.2024 ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు చైతన్య యాత్ర చేరుకుంటుంది.రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారులని ఉద్దేశించి మాట్లాడతారు.అదే విధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ పాల్గొంటారు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరుగుతుంది కాబట్టి మన మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు ఆదివారం రోజు ఉదయం 9 గంటలకు చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించ బడును. కాబట్టి తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని ఈ యొక్క చైతన యాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం.

# ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/



చౌటుప్పల్ నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు చెందిన జజ్జరి భవాని కి మునుగోడు శాసనసభ్యులు అభివృద్ధి నీ ఆకాంక్షించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 75 వేల రూపాయల ఎల్ఓసి అందజేయడం జరిగింది.కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం మరియు మున్సిపాలిటీఅధ్యక్షులు.బోయ దేవేందర్సుర్వి నరసింహ గౌడ్ మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగుదల రమేష్ గౌడ్, బోడిగే అరుణ బాలకృష్ణ గౌడ్ కౌన్సిలర్ పదో వార్డు, బొబ్బిళ్ళ మురళి వెంకటేష్ గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఏజాజ్ పాషా ఎండి అమర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీ అర్ధరహిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్
ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



అమెరికా పర్యటనలో దేశ ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీ అర్థరహిత వ్యాఖ్యలు సిగ్గుచేటని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ నేతృత్వంలో దేశంసుభిక్షంగా ఉంది,కానీ అవగాహన లేకుండా దేశ ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీ అర్థరహిత వ్యాఖ్యలు చేయడంసిగ్గుచేటన్నారు.విదేశీ పర్యటన మోజులో ఏం మాట్లాడుతున్నారోఆయనకే తెలియడం లేదన్నారు.భారత దేశసంస్కృతి,సంప్రదాయాలను విమర్శిస్తూ,జాతి ఐక్యతను దెబ్బతీసే విధంగా మాట్లాడడం,ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టే ఆలోచన,కుట్రతో భారతీయులనుఅవమానపరిచే విధంగా మాట్లాడడం,భారతీయులతో పాటు యావత్ ప్రపంచం గమనించింది.భారతభారతీయ పౌరులను ఉద్దేశించి రాహుల్ గాంధీ విదేశీ వేదికలకపై మాట్లాడటం బాధాకరం.దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఇప్పటికైనా రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు,వెకిలిచేష్టలు మానుకోవాలని,రాహుల్ గాంధీ లాంటివారుభారతదేశానికి ప్రమాదకరమన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

.ఎన్.టీ.యూ.సి అనుబంధ సంఘం ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైముద
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ఆశ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యూ.సి అనుబంధ సంఘం ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైముద ఆధ్వర్యంలో హైదరాబాద్ హెల్త్ కమిషనర్ ను కలిశారు.ఈ సందర్భంగా మైముద మాట్లాడుతూ ఆశా వర్కర్లు టార్గెట్ పనులతో అనారోగ్యానికి గురవుతున్నారని,ఆశ లతో లెప్రసీ,ఎన్.సి.డి,ఎన్.డి.డి, జర,సర్వేలు చేయిస్తున్నారు,కానీ దానికి సంబంధించిన బిల్లులు మాత్రం ఇవ్వడం లేదని దీనికి తోడు ఏ.ఎన్.సి టార్గెట్,ఏ.ఎన్.సి టార్గెట్ పూర్తి చేయకపోతే అధికారులతో ఒత్తిడి ఉంటున్నదని పనికి తగ్గ పారితోషకం ఇస్తూ ప్రతి పని ఆశా వర్కర్లతో చేయిస్తున్నారు.కాబట్టి ఫిక్స్ జీతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కల్పించాలని అలాగే ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న బిల్లులు,ఆశా లకు ఇస్తామన్న రిజిష్టర్లు, యూనిఫాం త్వరితగతిన ఇవ్వాలని గ్రామ పరిదిలో ఉన్న ప్రజలకు ప్రతి గర్భిణీ కీ ఆశా ఆరోగ్య సేవలు అందిస్తుంది.కాబట్టి ఏ.ఎన్.సి టార్గెట్ రద్దు చేయాలని కమిషనర్ ను కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దార్న శ్రీదేవీ,ప్రధాన కార్యదర్శి రజిత, శోభా,మంజుల,రాజమణి, ప్రేమలత,కవిత, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు.జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ ని ది: 12-09-2024 నా నంబూరి సీతరామరావు నగర్ (షాదీఖానా ఫక్షన్ హాలు) నందు నిర్వహించుకోవటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గన్ని 9 మందితో ఎన్నుకోవడం జరిగిందని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ తెలిపారు. జిల్లా నూతన కార్యవర్గం

1) అధ్యక్షురాలు: కె సింధు (కొత్తగూడెం) 2) ప్రధాన కార్యదర్శి: జె గణేష్ (ఇల్లందు) 3) కోశాధికారి: నవీన్ (పాల్వంచ)

కార్యవర్గ సభ్యులు:- 4) వివేక్ (ఇల్లందు) 5) పవన్ (ఇల్లందు)

6) కె ప్రశాంతి (ఇల్లందు) 7) నాగబాబు (పాల్వంచ) 8) భరత్ (టేకులపల్లి) 9) కో-ఆప్షన్

ఈ సందర్భంగా విద్యారంగ సమస్యలపై పలు తీర్మానాలు మరియు భవిష్యత్ కర్తవ్యాలను ఎంచుకోవడం జరిగింది.

### కౌశిక్ రెడ్డి పై దాడి కి నిరసనగా హైదరాబాద్ వెలుతున్న కామారెడ్డి బి ఆర్

# నాయకులను పోలీస్ లు అరెస్ట్ చేశారు

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13.24.

బి ఆర్ ఎస్.పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.ఇంటిపై నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి పిలుపు మేరకు కామారెడ్డి పట్టణ బి ఆర్ ఎస్.పార్టీ తరపున ఈరోజు తెల్లవారుజామున హైదరాబాద్ కు బయలుదేరి వెళ్తున్న పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు అరెస్ట్ అయినవారిలో బి ఆర్ ఎస్.పార్టీ సినియర్ నాయకులు మల్లన్న భూంరెడ్డి, కౌన్సిలర్లు ఎండీ నజీరోద్దిన్, పిట్ల వేణుగోపాలు, గెరిగంటి లక్ష్మీనారాయణ, సంగి మోహన్, అన్నారం నరేష్ రెడ్డి, షౌకత్ అరెస్ట్ ను చేశారు

# కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుంది

46వ వార్డులో ఘనంగా కుంకుమ పూజ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సాక్షాత్తు మహాలక్ష్మి దేవి కుంకుమలో వెలసి ఉంటున్నందున మహిళలకు కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుందని 46వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జ్ అంగోత్ సంధ్య బావ్ సింగ్ తెలిపారు. వినాయక నవరాత్రుల భాగంగా 7వ రోజు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద శుక్రవారం పురస్కరించుకొని మహిళలతో సామూహిక కుంకుమార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రులు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుతున్నట్లు తెలిపారు. ఈనెల 14 శనివారం గణపతి హోమం 15 ఆదివారం సాయంత్రం స్వామి సన్నిధిలో ఏర్పాటుచేసిన లడ్డు వేలంపాట నిర్వహించి ఈనెల 16న పెద్ద ఎత్తున శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. వార్డ్ ప్రజలు ఈ శోభాయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఆంగోత్ సంధ్య, నల్లపాటి సునీత మద్దూరి సునీత పబ్బ ప్రమీల శ్రీరంగం కళ్యాణి, జ్యోతి రెడ్డి, మంజుల రెడ్డి, తెడ్ల పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన

### ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ



**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**

తుఫాన్ నేపథ్యంలో సర్వం కోల్పోయిన బాధితులకు నేను సైతం అంటూ సూర్యాపేట శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ వరద బాధితులకు విరాళములు సేకరిస్తున్న రామోజీ గ్రూప్ సంస్థలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి దాతృత్వం ను చాటుకోవడంతో సూర్యాపేట లోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పురపాలక కేంద్రంలో ఆర్యవైశ్య మండల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చౌటుప్పల పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తూ ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య చౌటుప్పల మండల కమిటీ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా మరియు సభ్యులను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంలో చౌటుప్పల ఆర్యవైశ్య సంఘం ముందుండాలని వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా చౌటుప్పల పురపాలక తరపున మేమున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బొబ్బిలి మురళి, మోగుదాల రమేష్ గౌడ్, సూర్వి నరసింహ గౌడ్, బొడిగ బాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘ పెద్దలు మంచిగంటి భాస్కర్ గుప్తా, సోమవారం సత్తయ్య గుప్తా, పాలడుగు వెంకటేశం గుప్తా, దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, దాచేపల్లి రాజు గుప్తా, దాచేపల్లి విజయ గుప్తా, నీల రమేష్ గుప్తా, కామిశెట్టి వెంకటేశం గుప్తా, మరియాల కనకయ్య గుప్తా, సోమవరపు నరసింహ గుప్తా, ప్రభాకర్ గుప్తా, మరియుమహిళా భక్తులు శ్రీదేవి రాణి ఉషారాణి సంధ్యా రమాదేవి శైలజ సుష్మ అమృత చౌటుప్పల్ పుర ప్రముఖులు, ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి 50లక్షలు విరాళంగా

# అందించిన నందమూరి బాలకృష్ణ

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిబాలకృష్ణ తరపున చెక్ ను అందజేసిన ఆయన కూతురువరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి అగ్ర నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50లక్షల రూపాయల విరాళం అందించారు. బాలకృష్ణ తరపున వారి కూతురు తేజస్విని, సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి విరాళం అందించిన వారిని ఈ సందర్భంగా ముఖ్యమంతీ అభినందించారు. సీఎంతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు. తేజస్విని.

# బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసిన,

గద్వాలసోషల్,రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల జిల్లా.



జోగులాంబ గద్వాల టౌన్ బీసీకాలనీ లో నివాసముంటున్న టి విజయలక్ష్మిభర్త,శ్రీరాములు(లేట్)దంపతులకు ముగ్గురు సంతానం.మొదటి అమ్మాయి విజయలక్ష్మిబిటేక్ (3) వ సంవత్సరం సిధార్థ కాలేజీ ఘట్కేసర్ హైదరాబాద్,లొచదువుతున్నది.రెండవఅమ్మాయిపదవతరగతి,కుమారుడు(డిగ్రీ మొదటి సంవత్సరం,చదువుతున్న తరుణంలో తండ్రి శ్రీరాములు (ఎలక్రిసిటీ డిపార్ట్మెంట్) లొ ఆర్టిసన్ గా పనిచేస్తు (4) నెలల క్రితంఅనారోగ్యంతోచనిపోయారు. ఉన్నఫలంగా కుటుంబంలొ తీవ్ర ఆర్థికఇబ్బందులుఏర్పడడంతో పెద్ద అమ్మాయి విజయలక్ష్మి కి తన ( బిటెక్,సిఎస్సి)చదువుకు ఒక లాప్ టాప్ కావాలని కొనుక్కునే ఆర్థిక స్థోమత తనకు లేదని ఒక ల్యాప్టాప్ ను ఇప్పంచమని గద్వాల సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్,నురిక్వెస్ట్,చేయడం తొ ఆమెకుమాటీమ్ నుండి టీం సభ్యుల చేతులమీదుగాల్యాప్టాప్ ను అందజేయడం జరిగింది.గద్వాలపట్టణం కృష్ణవేణి చౌక్ నందు గల వెన్నెల హాస్పిటల్ వెన్నెల క్లినిక్ నందు విజయలక్ష్మి కి చదువులనిమిత్తంసామాజికబాధ్యతగా,భావించిసోషల్,రెస్పాన్సిబిలిటీ టీంసభ్యులచేతుల మీదుగావిద్యార్థిని,విజయలక్ష్మికి లాప్టాప్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సలీం ప్రసాద్ నగేష్ సంజీవ్ బెంజిమెన్ నాగరాజ్ మురళి అయ్యన్న శ్యామ్ యుగంధర్ రెడ్డి శ్రీరామ్ చందు అశోక్ తదితరులుపాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు లేదు

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్ మండలం కేంద్రంలో



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షుడు ఇరుగుజానేసు గత ప్రభుత్వంలో ఇచ్చిన పింఛన్లే తప్ప మరి కొత్త పింఛన్లు రానే రాలేదు ఆ పింఛన్లు కూడా వికలాంగులకు 6000 రూపాయలు వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్లు ఇస్తామని వాగ్దానం చేసుకోవడం ఇంతవరకు ఇవ్వకుండా అవే వృద్ధులకు 2000 రూపాయలు వికలాంగులకు 4000 రూపాయలు ఇస్తూ కాలం గడుపుతున్నారు గత ప్రభుత్వంలోని

తెలంగాణ రాష్ట్రంలో పింఛన్దారు సంఖ్య ఇలా

1) వితంతువులకుబిబి13,98,639
2) వృద్ధులకుబిబిబి13,38,648
3) వికలాంగులకుబిబిబి4,79,848
4) బీడీ కార్మికులుబిబిబి4,07,097
5) ఒంటరి మహిళలుబిబి1,21,875
6) గీత కార్మికులుబిబిబి60399
7) కళాకారులుబిబిబి45,770
8) చేనేత కార్మికులుబిబిబి35,800

ఇలా మొత్తంగా మన తెలంగాణ రాష్ట్రంలో పింఛన్దారులు సంఖ్య 38 లక్షల 87 వేల ఆరువందల ఇరవై ఆరు అప్పుడు ఇచ్చిన పెన్షన్ దారులు వీరు ఈ ప్రభుత్వం ఇంతవరకు పింఛన్దారులు కానీ రైతులను కానీ ఎవరిని పట్టించుకోని ఈ ప్రభుత్వం ఇకనైనా పింఛన్దారులకు పెంపుదలని ఇంతవరకు పెంచిన పాపాన పోలేదు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఇరుగు జానేస్ డిమాండ్ చేశారు.

# క్యాన్సర్ బాధితురాలికి రెండు యూనిట్ల రక్తం అందజేత...

అపోలో వైద్యశాలలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన రక్తదాతలు బద్ధం నిశాంత్ రెడ్డి,లక్కబత్తిని రవికుమార్...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్ 13.24.





హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల అపోలో వైద్యశాలలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కమలాదేవి (72) కి అత్యవసరంగా రెండు యూనిట్ల రక్తం అవసరం కావడంతో వెంటనే స్పందించి బిక్కనూరు మండలం లక్ష్మీ దేవునపల్లి గ్రామానికి చెందిన బద్ధం నిశాంత్ రెడ్డి 23 వ సారి,దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ 30 వసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదల రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ

హైదరాబాదులో చికిత్స పొందుతున్న పేషంటు కోసం రక్తదానానికి ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకమని నేటి సమాజంలో మన చుట్టూ ఉన్నవాళ్లే ఏదైనా ఆపద వస్తే అందించడం లేదని అలాంటిది దూరమైన వచ్చి రక్తదానం చేసినందుకు వారికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత రక్తదానానికి రావాలని అన్నారు.

# ఈ నెల 27.న జిల్లా యువజన స్థాయి క్రీడా పోటీలు

జిల్లా క్రీడాల అధికారి జగన్నాథము
ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13.24.




జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయం కామారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా స్థాయి యువజన పోటీలు ఉదయం 10 గంటల నుంచి కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తామని జిల్లా యువజన, క్రీడల అధికారి జగన్నాథం తెలిపారు. సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం(బృందం), జానపద నృత్యం (వ్యక్తిగత/ సోలో), జానపద గీతాలు ( బృందం), (వ్యక్తిగత/ సోలో), సైన్స్ మేళా, హస్తకళ, వస్త్రకళ, ఆర్గో ఉత్పత్తుల పై కళాభారతి ఆడిటోరియంలో పోటీలు ఉంటాయని చెప్పారు. కథ రచన, పెయింటింగ్,( డిక్లరేషన్/ ఎలుకేషన్), కవిత్వం పోటీలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను జనవరి 12,2025 నుంచి జనవరి 16,2025 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని చెప్పారు. జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొను యువతి, యువకులు కామారెడ్డి జిల్లాకు చెందిన వారే ఉండాలని పోటీలు నిర్వహించే తేదీ నాటికి పదిహేను సంవత్సరాల నుంచి 29 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో నిర్వహించబడిన జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొన్న యువతీ, యువకులు లేదా గ్రూపులు ఈ పోటీలకు అనర్హులు. జానపద నృత్యం బృందం: ఒక్కొక్క బృందంలో పది మంది మాత్రమే ఉండాలి. జానపద నృత్యాలు భారతీయ సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. ప్రదర్శనకు పదిహేను నిమిషాల సమయం మాత్రమే ఇవ్వబడుతుంది. పూర్తి వివరాలకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయం కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం రూమ్ నెంబర్ 223 ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడల అధికారి కె.ఎస్. జగన్నాథం వివరించారు.

# క్రేడాస్ ఫార్మసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేటలో క్రేడాస్ ఫార్మసీరెండో బ్రాంచ్ ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన మందులను అందిస్తున్న క్రేడాస్ ఫార్మసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్రేడాస్ ఫార్మసీ వేర్ హౌజ్ మేనేజర్ మాధవరావు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మధు ట్రావెల్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడాస్ ఫార్మసీ రెండో బ్రాంచ్ ను పాస్టర్ బొజ్జ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభింపజేసి మాట్లాడారు. క్రేడాస్ ఫార్మసీ ఎండి శ్రీధర్ సారథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన మెడిసిన్ లను అందించేందుకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఈ బ్రాంచ్ ఎనిమిదో బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. నిర్వాహకులు బొడ్డు రాజేశ్వరి రామకృష్ణ మాట్లాడుతూ క్రేడాస్ ఫార్మసీ అన్ని రకాల మందులను ప్రజలకు రాయితీ ధరలతో అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జనరిక్ మెడిసిన్ లో 20% రాయితీ జనరిక్ లో 50%, జనరల్ మెడిసిన్ లో 5% రాయితీని అందించడంతో పాటు ఫ్రీ హెూమ్ డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతూ నాణ్యమైన సేవలు అందిస్తున్న క్రేడాస్ ఫార్మసీ బ్రాంచ్ లను సూర్యాపేటలో జిల్లా లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ వద్ద అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రేడాస్ ఫార్మసీ సీఈవో బాలాజీ, ఫార్మా సిస్ట్ శ్రీకాంత్, కుమార్ తదితరులు ఉన్నారు.

# భారతదేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయింది..

వలిగొండ సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి



సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ అనారోగ్యంతో మరణించిన సీతారాం ఏచూరి మరణం దేశానికి దేశ ప్రజలకు తీరనిలోటని ఒక గొప్ప మేధావిని భారతదేశం కోల్పోయిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారుశుక్రవారం మండల పరిధిలోని గోకారం తుర్కపల్లి,వర్కట్పల్లి గ్రామాల్లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి వేరువేరుగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రాజయ్య,స్వామి లు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా సమస్యలపై పోరాడే ఒక పోరాట నాయకున్ని అదేవిధంగా భారత దేశ సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితుల్ని అర్థం చేసుకొని ప్రజల పక్షాన నిలిచి పాలకవర్గాల మెడలు వంచే ఒక గొప్ప మేధావిని దేశం కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు

# కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినాయక పూజ లో పాల్గొన్న. కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13.24



సమీకృత భవన సముదాయంలో ప్రతిష్టించిన వినాయకునికి శుక్రవారం రోజున పూజా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, తదితరులు. అనంతరం భోజన కార్యక్రమాలను స్వీకరించారు.

# ఆ విషయంలో హరీశ్ నెంబర్ వన్..

# కేసీఆర్ నేలకు ముక్కు రాసినా నో యూజ్

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అధికారం కోల్పోయాక కల్వకుంట్ల కుటుంబం బెంబెలెత్తిపోతోందని, బీఆర్ఎస్ నేతలు ఉన్మాదులుగా మారి శిఖండి రాజకీయాలకు తెరలేపారని కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మండిపడ్డారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయారా లేక ఉన్మాదంలో ఉన్నాడా తెలియడం లేదన్నారు. వరదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించాల్సిన కేసీఆర్, కేటీఆర్ లు వారి బాధ్యతలు మరిచి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. కేటీఆర్ అమెరికా పారిపోయి ట్విట్టర్ లో రాజకీయాలు చేస్తుంటే, కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని ఇంతకు కేసీఆర్ ఫామ్ హౌస్ లోనే ఉన్నారా లేక మరెక్కడైనా ఉన్నారా తెలియడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలసి విలేకరులతో మాట్లాడిన ఆయన గతంలో అరిచిగీ పెట్టిన వారు ఎవ్వరు మరోసారి అసెంబ్లీలో అడుగుపెట్టలేదన్నారు. ఇది చరిత్ర అని దీన్ని కౌశిక్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. ఎవరైతే ఇటువంటి వారిని వాడుకుంటారో వారు, వాడబడిన వారు నాశనం కాక తప్పదని ఇది తన 30 ఏళ్ల రాజకీయ జీవిత అనుభవంతో చెబుతున్నానన్నారు. కౌశిక్ రెడ్డిని ముందర పెట్టి కేటీఆర్, హరీశ్ రావు శిఖండి రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కు ఏమి కాలేదని, పోయిన కల్వకుంట్ల కుటుంబం బ్రాండ్ ఇమేజ్ ను పెంచుకునేందుకు ఈ క్షుద్ర విద్యలన్నీ ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఫోర్త్ సిటీకి తాము పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తుంటే ఇక్కడ పరిస్థితులు బాగోలేవు అని చూపించేందుకు ప్రశాంతమైన వాతావరణాన్ని అస్థిర పరిచేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. లిహరీశ్ రావు ఏంటో నాకు బాగా తెలుసు - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డికి అంత ధైర్యం లేదని ఆయన వెనుక కల్వకుంట్ల కుటుంబమే ఉండి ప్రోత్సహిస్తున్నదన్నారు. గత 20 ఏళ్లుగా హరీశ్ రావు ఏంటో నాకు తెలుసని, శిఖండి రాజకీయాలు పోషించడంలో, కుట్రలు కుతంత్రాలు చేయడంలో ఆయన నెంబర్ వన్ అని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. ఇక్కడ ఒకరిని ఎగదోసి అక్కడ మామ దగ్గర పేరు కొట్టేయడం ఆయనకు అలవాటే అన్నారు. ఎంతో మంది ఉద్యమకారుల రాజకీయంగా గొంతుకోసిన చరిత్ర హరీశ్ రావుదన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి లాంటి ఉద్యమకారులను టికెట్ ఇప్పించుకోవడంలో విఫలమైన చరిత్ర హరీశ్ రావుదని మండిపడ్డారు. వీరితో గతంలో పని చేసిన ఉద్యమకారులకు వీళ్ల నిజ స్వరూపం ఏంటో తెలుసన్నారు. ఆయనే పార్టీ నుంచి ఎంతో మందిని బయటకు పంపించి పార్టీలో ఆయన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నాకు పరిమితం అయ్యారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సున్నాకు పరిమితం అయితే ఇక తెలంగాణ రాజకీయ క్షేత్రం నుంచి కనుమరుగు అవుతామనే ఆందోళనతో హైదరాబాద్ లో ఉంటున్న అన్ని రాష్ట్రాల ప్రజల మనసుల్లో భయాందోళనలు పుట్టించే పనికి పూనుకున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో శిక్షలు పడి జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఈ అంశంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రాంతీయ బేధాలు సృష్టిస్తున్నారు. అవసరం వస్తే తెలంగాణ అనడం లేకుంటే తెలంగాణ ఏమి లేదు అనడం కేసీఆర్ కు బాగా అలవాటు అన్నారు. గతంలో టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా చేయలేదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవాలని యాగాలు చేస్తున్నారని ప్రజల దీవెనలు ఉన్నంత వరకు కేసీఆర్ ముక్కు నేలకు రాసిన ఈ ప్రభుత్వానికి ఏమి కాదన్నారు.

# ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు....

ఇంగిలే రామారావు జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 50 సంవత్సరాలుగా ఉద్యమమే ఊపిరిగా పోరాటాలు చేస్తూ బీసీల కోసం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్, స్కాలర్షిప్ కోసం నిత్యం బీసీల అభివృద్ధికి పోరాడే ఉద్యమ సూర్యుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 70 వ జన్మదిన%శీ% సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఇంగిలే రామారావు స్థానిక డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్యమ సూర్యుడు బీసీ ల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి సలీం పాషా ,కుమార్ ,సునీల్ , యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇలాంటివి హరీష్ రావు ప్రోత్సహించొద్దు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు,
కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని అన్నారు. కావాలనే బీఆర్ఎస్ నేతలు ప్రాంతీయ విద్వేశాలను రెచ్చగొడుతున్నారని ఆమె మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు వ్యక్తిగతమా? లేదా? పార్టీ స్టాండా? అని ప్రశ్నించారు. వ్యక్తిగతమైతే తక్షణమే కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి అరికెపూడి గాంధీ ఇల్లే దొరికిందా? అని అడిగారు. కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలే రెచ్చగొడుతున్నారని అన్నారు. హరీష్ రావు కూడా ఇలాంటి సంస్కృతిని ప్రొత్సహించొద్దని సూచించారు. మహిళల శక్తి ఏంటో పాడి కౌశిక్ రెడ్డికి తెలిసేలా చేస్తామని ఆమె అన్నారు. కౌశిక్ రెడ్డి కెపాసిటీ ఎంతో తమకు తెలుసునని ఎద్దేవా చేశారు. తాము అన్నీ చేసే ఇక్కడి వరకు వచ్చామని వ్యాఖ్యానించారు.

# టి - ప్రైడ్ పథకం క్రింద పెట్టుబడి రాయితీ మంజూరు

జిల్లా ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ తెలిపారు. ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13.24



శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐ - పాస్ క్రింద నలుగురు ఎస్సీ లబ్ధిదారులకు రు. 13 లక్షల 89 వేల 491 లు, ఎనిమిది మంది ఎస్టీ లబ్ధిదారులకు 23 లక్షల 80 వేల 529 లు పెట్టుబడి రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ లాలు నాయక్, ఎల్.డి.ఏం. రవికాంత్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని రజిత, మున్సిపల్ కమీషనర్ సుజాత, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా భూగర్భ శాఖాధికారి సతీష్, ఆర్.టీ. ఒ . శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమ పూజలు



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )సెప్టెంబర్ 13/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సామూహిక మహిళ కుంకుమ పూజలు చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలోని గోపిరియాలోని గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుమ్మడి శీను ఆధ్వర్యంలో శ్రీధర్ పూజారిచే ముత్తైదువులతో విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు తో ఉండాలని ఆ గణనాథుని దీవెనలు ప్రతి కుటుంబానికి అందాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మహిళా కమిటీ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 100 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న సీఐ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పర్లపేట గ్రామంలో దాదాపుగా 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం నెక్కొండ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ , బి మోహన్ మరియు సిబ్బందితో కలిసి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మధ్యాహ్నం అప్పారావుపేట గ్రామంలో పెట్రోలింగ్ చేయుచుండగా విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామస్తుడైన , గోనె ఆనందం, గత కొన్ని రోజుల నుండి ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయుచున్న పిడిఎస్ ఆహార భద్రత కార్డు దారుల వద్ద నుండి మోసపూరితంగా తక్కువ ధరకు ఖరీదు చేసుకుని ఎక్కువ ధరకు అమ్ముకుంటూ గుట్టుచప్పుడు కాకుండా గ్రామ శివారులో తన వ్యవసాయ బావి దగ్గర ప్రత్యేకంగా రేకుల షెడ్డును ఏర్పాటు చేసి గత కొన్ని రోజుల నుండి డంపింగ్ చేస్తూ వ్యాపారం చేసేవాడని

విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఆనందం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు

200 బస్తాల బియ్యం 100 క్వింటాల వరకు ఉంటుందని వీటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని సిఐ చంద్రమోహన్ తెలిపారు సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు బియ్యాన్ని సివిల్ సప్లై ఆఫీస్ నర్సంపేట కు తరలించారు

# చింతకింది అంజయ్య గౌడ్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 10 లక్షలు విరాళం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చౌటుప్పల పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క అదనపు గదుల నిర్మాణానికి గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్ వారి యొక్క తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 10 లక్షల రూపాయలు గౌడ సంఘ నిర్మాణానికి విరాళం ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి తూర్పునూరు వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు శివగోని వెంకటేష్ గౌడ్ గొడుగు శ్రీనివాస్ గౌడ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్ సహాయ కార్యదర్శి తొర్పునూరి బాబుగౌడ్ కోశాధికారి రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఉడుగు మల్లేష్ గౌడ్ తొర్పునూరి మల్లేష్ గౌడ్ సంస్కృతి కార్యదర్శి ఓరగంటి మహేందర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి చెరుకు లింగస్వామి గౌడ్ రామిపేట అశోక్ గౌడ్ బొడిగ బాలకృష్ణ గౌడ్ వర్కాల పాండు గౌడ్ తొర్పునూరి శ్రీను గౌడ్ చెరుకు సత్యనారాయణ గౌడ్ వర్కాల రవి గౌడ్ ఉస్కాగుల శ్రీశైలం గౌడ్ బొంగు రమేష్ గౌడ్ గొడుగు ఇస్తారి గౌడ్ పాలకూర్ల స్వామి గౌడ్ కాసుల వెంకటేశం గౌడ్ మారుపాకల సైదులు గౌడ్ ఒరగంటి బోవయ్య మునుకుంట్ల ఎల్లయ్య గౌడ్ పుష్కా గుల వెంకటయ్య గౌడ్ తూర్పునూరు మల్లేష్ గౌడ్ పుష్కాగుల వెంకటేశం గౌడ్ బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడిని ఖండించిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్: దావ వసంత సురేష్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్



హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తూ రాయికల్ పట్టణ%ఆ%మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ఈ సందర్భంగా మాట్లాడుతూఅరికెపూడి గాంధీ ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ లోనే ఉనాన్నని అన్నందున మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అతనిని గులాబీ కండువాతో సత్కరించి బిఆర్ఎస్ జెండాను అతని ఇంటిపై ఎగురవేస్తా అంటే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయటం హేయమైన చర్య60లక్షల కార్యకర్తల బలం ఉన్న బీఆరెస్ పార్టీ జోలికి వస్తే ప్రతి దాడులను ఎదుర్కొనే కాంగ్రెస్ పార్టీకి లేదన్నారుహరీష్ రావు పిలుపు మేరకు హైద్రాబాద్ వెళ్తున్న మా నాయకులను, కార్యకర్తలను అకారణంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధం చేయటం దారుణంపోలీసు వ్యవస్థను చేతిలో పెట్టికొని రేవంత్ రెడ్డి గూండాగిరి చెలాయిస్తున్నారు.విష జ్వరాలతో ప్రజలకు ఆసుపత్రిలో బెడ్లు దొరకక ఇబ్బందులు పడుతుంటే రౌడీయిజం ప్రదర్శిస్తున్నారుప్రజాపాలన కాగితాలకే పరిమితమై పాలన కరువైందికేసీఆర్ పాలన స్వర్ణయుగంల ఉంటే రేవంత్ పాలన నరక యాతన లా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్,మహిళ అధ్యక్షురాలు స్పందనసాగర్ రావు,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి ,శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ,మహేష్ గౌడ్,సాయికుమార్,మండల సమన్వయ సభ్యులు సురేందర్ నాయక్,మల్లేష్ యాదవ్,కొల్లూరి వేణు,దొంతి నాగరాజు,మాజీ %ూవీజ% చైర్మన్ ఏనుగందుల ఉదయశ్రీ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్ పాషా,ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీరేటి శ్రీనివాస్,నాయకులు పెండెం కవిత,కొత్తపెల్లి ప్రసాద్,మరిపెల్లి నారాయణ గౌడ్,రామ్ చంద్రం,వినోద్,ముక్కెర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కలమద్దికుంట ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతం తక్కువగా ఉండటం గమనించిన కలెక్టర్ పిల్లల హాజరు పై సైతం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రెగ్యులర్ గా పాఠశాలకు రాని విద్యార్థులను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలైనా చదవడం,రాయడం, బేసిక్ గణిత పరిజ్ఞానం ఉండే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. కాంప్లెక్స్ సమావేశాలకు హాజరవుతున్న ఉపాధ్యాయులు అక్కడ అందిస్తున్న సూచనలు పాటిస్తూ వినూత్న రీతులు విద్యార్థులకు విద్యాబోధన చేయాలని అన్నారు. రెగ్యులర్ గా విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ వారి ప్రమాణాలను పరీక్షిస్తూ దాన్ని పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గణపతి మండపాలను దర్శించిన మున్సిపల్ వైస్ చైర్పర్సన్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పలు వినాయకుల మండపాల వద్దకు వెళ్లి గణనాధునికి పూజలు చేసిన దేశిని స్వప్న కోటి వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు తెలంగాణ రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని సకాల వర్షాలు పడాలని రైతులు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఈర్ష ద్వేషాలు లేకుండా ఉండాలని గణపతిని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిని రాధా, సదానందం, యూత్ సభ్యులు కందారపు, రాజేష్ బత్తుల శ్రీకాంత్, గోపి వెంకట, నరసయ్య, దిద్ది సతీష్ శ్రీనివాస్ రెడ్డి ,రాజు రవితేజ, సాయి, రాకేష్ , వంశి ,శివకృష్ణ, రాజేష్ ,అజయ్ ,శ్రీరాములు, సదానందం, రామారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు...

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:






శనివారం పెద్దపల్లి జిల్లాలో జరగనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన కు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలం నంది మేడారం పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి సెప్టెంబర్ 14న ధర్మారంలో పర్యటించడం జరుగుతుందని, ఉపముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేశామని, పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఉపముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 14న ఉదయం 10.20 గంటలకు ధర్మారం మండలం నంది మేడారం పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ కు ఉప ముఖ్యమంత్రి , రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి చేరుకుంటారని అన్నారు.రోడ్డు మార్గం ద్వారా ధర్మారం మండలం కట్కెనపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ 33/11 కేవిఏ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేస్తారని, అనంతరం ధర్మారం మండలం మార్కెట్ కమిటీ చేరుకుని స్థానికంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో ఉప ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుందని కలెక్టర్ తెలిపారు.నంది మేడారం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి మధ్యాహ్నం 2.15 గంటలకు ఉపముఖ్యమంత్రి బృందం చేరుకుంటుందని, అక్కడ 132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతారని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఉపముఖ్యమంత్రి బృందం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చేరుకొని అక్కడ ఎస్ఈ ఎన్.పి.డి.సి.ఎల్ భవనం, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని కలెక్టర్ తెలిపారు.

అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఉపముఖ్యమంత్రి బృందం పెద్దపల్లి పట్టణానికి చేరుకుని ఇక్కడ మార్కెట్ యార్డ్ 33/11 కేవి సబ్ స్టేషన్, పెద్ద రాతిపల్లి 33/11 కేవి సబ్ స్టేషన్, అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. క్రింద త్రాగునీటి ప్రాజెక్టు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తారని, అనంతరం అక్కడ నిర్వహించే బహిరంగ సభలో డిప్యూటీ ముఖ్యమంత్రి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.బహిరంగ సభ అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి పెద్దపల్లి వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ ద్వారా హైదరాబాద్ కు బయలుదేరుతారని కలెక్టర్ పేర్కొన్నారు.డిప్యూటీ సీఎం బృందానికి అవసరమైన మేర అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిపి ఎం చేతన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు

కాంగ్రెస్ యువజన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




హుజురాబాద్ శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని కోరుతూ.. యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక హుజూరాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ%ొ%హుజురాబాద్ శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగా భయానక వాతావరణానికి తెరలేపి లేనిపోని గొడవలు, విధ్వంసాలు సృష్టిస్తూ ప్రాంతీయ విబేధాలు అంటూ రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. ఇరు పార్టీల నాయకులను(కాంగ్రెస్, బిఆర్ఎస్ )రెచ్చగొడుతూ ఇరు పార్టీల కార్యకర్తల మధ్య గొడవలు సృష్టించి రాజకీయంగా కౌశిక్ రెడ్డి తమ పార్టీ పెద్దల వద్ద మన్ననలు పొందడం కోసం అదేవిధంగా సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో ఎప్పటికీ ఏదోఒక వార్తల్లో నిలవడం కోసం మహిళలను కించపరుస్తూ చీర, గాజుల అంటూ మీడియా ద్వారా గొడవలు సృష్టిస్తున్నారన్నారు. అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తుల పట్ల తెలంగాణ సమాజాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, నాయకులు బండ నవీన్, జంగ అనిల్, లంకదాసరి గంగరాజు, ఇప్పలపల్లి చంద్రశేఖర్, నరెడ్ల వినోద్ రెడ్డి, చల్లూరి విష్ణు వర్ధన్, చెంచల మణిదీప్, జన్ను ప్రసాద్, ఆకునూరి అజిత్, నాగరాజు, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సంతృప్తి

కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్
బడంగ్పేట్ లో పలు వినాయక మండపాలలో పూజ, అన్నదాన కార్యక్రమాలు
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే సంతృప్తి లభిస్తుందని కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ అన్నారు. శుక్రవారం,బడంగ్పేట్ డివిజన్ లో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న పట్టణంలోని పలు వార్డులలో గణేష్ మండపాల వద్ద పర్యటించి పూజలు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. గణేష్ మండపాలలో పూజ, అన్నదాన కార్యక్రమంలోపాల్గొన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాతృశ్రీ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు చంద్ర విహార్ కాలనీలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ గారికి శాలువాలతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీలా ప్రెసిడెంట్లు, అసోసియేషన్ సభ్యులు, హర్షవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అమడపురం రాజు గౌడ్, ఎన్. శ్రీనివాస్, రవీందర్ గౌడ్, రమేష్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగరాజు, వర్మ, నరేష్, రూప్ సింగ్, శ్రీనివాస్ చారి,బడంగ్పేట్ 28వ వార్డు కాలనీ పెద్దలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న దానం పరబ్రహ్మ స్వరూపం

19వ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల్లో అన్నదానం మహాదానమని 19 వ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ అన్నారు. 19వ వార్డు భగత్ సింగ్ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏడవ రోజులో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు.వినాయకుని ఆశీస్సులు, కరుణ, కటాక్షాలు, ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్ట ఐశ్వర్యాలు ప్రతి ఒక్కరి పైన ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 900 వందల మందికి అన్నదానం వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నదాతలు. బెజవాడ సీతారాములు, నాగమణి, విగ్రదాత యేల్లే రాజశేఖర్ అంజలి, అఖిల్, అక్షయ్, శైలజ, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు



# ఓటర్ల జాబితా నోటిఫికేషన్...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్ ఓటర్ల జాబితా నోటిఫికేషన్ తేది.05.09.2024 లోని షెడ్యూల్ ప్రకారము, ఈ రోజున తేది.13.09.2024 న ముసాయిదా (డ్రాఫ్ట్) గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబితా వార్డు, డివిజన్ సూచించుచూ జిల్లాలోని (269) గ్రామ పంచాయతీలలో మరియు అన్ని మండల పరిషత్ కార్యాలయములలో ప్రచురించడం జరిగినది. తదుపరి, గ్రామీణ అసెంబ్లీ ఓటర్లను వార్డు మరియు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో తిరిగి మరల చేయుటకు తేది.14.09.2024 నుండి తేది.21.09.2024 వరకు అభ్యంతరాల స్వీకరణ (రెసెప్ట్ అఫ్ ఆబ్జెక్షన్స్) కలదు. ఇట్టి ముసాయిదా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబితా ప్రచురణ గురించి జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారిచే తేది.18.09.2024 రోజున మరియు మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిచే తేది.19.09.2024 రోజున సమావేశము నిర్వహించవలెను మరియు ముసాయిదా గ్రామ పంచాయతీ ఫోటో ఓటర్ల జాబితా ప్రచురణ గురించి వారికి తెలియజేసి, అభ్యంతరాల స్వీకరణ/దాఖలు చేయుటకు తెలియజేయవలసియున్నది. అభ్యంతరాల పరిష్కారం (డిస్పోషల్ అఫ్ ఆబ్జెక్షన్స్) జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లిచే తేది.26.09.2024 వరకు పరిష్కరించబడును మరియు తుది (ఫైనల్) గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ వార్డు, డివిజన్ సూచించుచూ జిల్లా పంచాయతీ అధికారి, పెద్దపల్లిచే తేది.28.09.2024 రోజున జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో మరియు అన్ని మండల పరిషత్ కార్యాలయములలో ప్రచురించబడతాయి. జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సాగు నీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుంది

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం
ప్రజా గొంతుక/చండూరు: మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించాలని, పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మునుగోడు నియోజకవర్గాల పరిధిలో సుమారు 3.41 వేల ఎకరాల ఆయ కట్టును స్థిరీకరించారు అని అన్నారు. సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నది గాని గత ప్రభుత్వం డిపిఆర్ ను ఆమోదించలేదని, పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయలేదని దీంతో ఈ ప్రాజెక్టుల విషయంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని అన్నారు. 2016 లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. మునుగోడు, దేవరకొండ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని, పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు తరహా మా ప్రాంతాల కూడా అన్ని అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మా ప్రాంతాలకు సాగునీరు- త్రాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగుతుందని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, సిపిఎం నేర్మట గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి, రాసాల బుగ్గయ్య,రాములు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఏకాలాపు అంజయ్య,గాలింక నరేష్,నవీన్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# 'కౌశిక్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయండి'

మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి ప్రవర్తించారంటూ మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని,వెంటనే సస్పెండ్ చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు. కౌశిక్ రెడ్డిని వెంటనే డిస్క్వాలిఫై చేయకుంటే సమాజంలో మహిళలకు మరింత అవమానం జరిగే ప్రమాదం ఉందని పేర్కొనడం జరిగింది.ఇదిలా ఉంటే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలు చీర కట్టుకొని, గాజులు తొడుక్కోవాలంటూ బుధవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. దీంతో అదే రోజు ఆయన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడిన కౌశిక్ రెడ్డికి ఒకటి చూపించాలనుకుంటున్నాం" అంటూ చెప్పు తీసి చూపించారు. "మిస్టర్ కౌశిక్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు ఇంకోసారి అలా కించపరిచేలా మాట్లాడితే ఈ చెప్పుతోనే దెబ్బలు తినాల్సి వస్తుంది" అంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు.



# గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో వైభవోపేతంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు.అనంతరం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీసులు అందించేలా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.గణేష్ నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు భారీ క్రేన్లు, లైటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ ఏర్పాట్లు చేశామని , గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గజ ఈతగాళ్లు, మెడికల్ క్యాంపులు, ఫైర్ సర్వీస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.అంతకుముందు అదనపు కలెక్టర్ మంథనిలోని నిమజ్జనం పాయింట్లను సందర్శించి వినాయక నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వినాయక పూజల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి కాల్వశ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గణనాథుని దర్శించుకున్న మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ పాడి పంటలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొట్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్యామ్ , మాజీ ఎంపీటీసీ లు దూపం సంపత్ ,సంగ నారాయణ ,మాజీ సర్పంచ్ పుప్పాల నాగార్జున రావు ,కొనుకటి మల్లారెడ్డి , నాని మరియు యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం

ఆత్మకూరు సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



మండల కేంద్రంలోని కూరెళ్ళ, పల్లెర్ల గ్రామాలలో సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన,కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజిక వేత్తను కోల్పోయిందని అన్నారురాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులురచ్చ గోవర్ధన్,చెరుకు మల్లేశం,తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కూరెళ్ళ గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, పర్లేళ్ల గ్రామ శాఖ కార్యదర్శి గుండబోయిన స్వామి, వి .గోపాల్ రెడ్డి, భాష బోయిన రాములు, బండ బీరయ్య,భాష బోయిన ఉప్పలయ్య, ఉప్పల నరసింహ, మరి పెల్లి మల్లయ్య, భాష బోయిన సత్యనారాయణ, విద్యాసాగర్ రెడ్డి, మొరిగాని శీను, కూరెళ్ళ రమేష్, కందుల సంతూష్, నాయిని రామ్ రెడ్డి, నాయినియాదిరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, మర్రి పెల్లి రాములు,స్వామి, సామ నర్సిరెడ్డి, తుర్కపల్లి మల్లేశం,అంజయ్య, ఎలిమినేటి మాస్, అండాలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ కాలనీలో అన్న ప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కా%ష%లనీలో వినాయక నవరాత్రులను పురస్కరించుకొని అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి రుక్మిణి లక్ష్మి స్టీల్ ఏజెన్సీ నిర్వాకులు దండెం సత్తిరెడ్డి నవనీత దంపతులు దాతలుగా వ్యవహ. సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మండలోజు సుభాష్ చారి ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి కోశాధికారి వనం రాజు కమిటీ అధ్యక్షుడు సంపూర్ణ చారి వైద్యులు డాక్టర్ వీరన్న డాక్టర్ అశ్విన్ కుమార్ ప్రతినిధులు బొబ్బిళ్ళ మురళి కొంపల్లి వెంకటరెడ్డి సురేందర్ రెడ్డి కొంగు జంగయ్య నల్ల పర్వతాలు యాదవ్ దేవరకొండ భూపాల్ చారి బొడ్డు సంజీవరెడ్డి మీసం చెంగారెడ్డి వీసం నరసింహారెడ్డి ముటుకుల్లోజు సదానంద చారి ప్రభాకర చారి రాజు దోర్నాల పాండు బైరు కృష్ణ బొంగు మహేష్ వీరమల్ల సూర్యనారాయణ అందోజు నాగభూషణాచారి ఏనుగు సత్తిరెడ్డి వెంకన్న గుర్రం శ్రీహరి బాలగోని లక్ష్మణ్ గుర్రం రవికుమార్ పాలకూర్ల రాములు తదితరులు పాల్గొన్నారు

## రక్తంలో జరిగే మార్పులను గమనించుకుంటూ "తగు జాగ్రత్తలు తీసుకోవాలి"

-సికేఎం గవర్నమెంట్ కళాశాలలో జువాలజీ విభాగంలోఎండో క్రైన్ గ్రంథుల మీద ఎక్స్టెన్షన్ లెక్చర్
-ముఖ్య అతిధిగా పరకాల గవర్నమెంట్ కళాశాల జువాలజీ అధ్యాపకుడు డాక్టర్ భీమ్ రావు
వరంగల్, సెప్టెంబర్ 13 (ప్రజా గొంతుక):



జోవాలజీ విభాగము లో తృతీయ సంవత్సరం విద్యార్థులకు పరకాల గవర్నమెంట్ కళాశాల జువాలజీ అధ్యాపకుడు డాక్టర్ భీమ్ రావు అంతస్త్రావిక గ్రంథుల పైన అవి విడుదల చేసే హార్మోన్ల పైన వాటి యొక్క విధులపై ఎక్స్టెన్షన్ లెక్చర్ ఇవ్వడం జరిగింది. ఒకవేళ అవి స్రవించే విధానంలో మార్పులు గనుక జరిగితే వచ్చే ఇబ్బందులు తగు జాగ్రత్తలు తెలపడం జరిగింది. ముఖ్యంగా ఆడవారిలో థైరాయిడ్ గ్రంధి స్రవించే థైరాక్సిన్ హార్మోన్ నియంత్రణలో లేకుండా ఉండడం వలన అనేక మంది ఇబ్బంది పడడం చూస్తున్నామని, కావున ఈ గ్రంథులు మన నియంత్రణలో ఉండాలంటే శారీరక శ్రమ అవసరమని తెలియజేయడం జరిగింది. ఎప్పటికప్పుడు రక్తంలో జరిగే మార్పులను గమనించుకుంటూ.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శశిధర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, లైబ్రరీ అనిల్, మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హౌస్ అరెస్ట్

కేశంపేట మండలం బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులు, నాయకులు ముందస్తు అరెస్టు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య నెలకొన్న వివాదంలో నేడు అరికెపూడి గాంధీ ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా షాద్నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ గారినీ, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ దేవేందర్ యాదవ్, కొత్తపేట, కేశంపేట,అల్వాల్, ఇప్పలపల్లి తాజా మాజీ సర్పంచులు కామ్లేకార్ నవీన్ కుమార్, తలసాని వెంకటరెడ్డి, తిరుమల్ రెడ్డి శ్రీనివాస్, తోట ఆంజనేయులు, కొఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, కొత్తపేట తాజా మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, నాయకులు సాజిత్, రాజేందర్, తదితరులను సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు రాజ్ కుమార్, కృష్ణ వారి సిబ్బందితో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఏక్లాస్ ఖాన్ పేట నివాసంలో ముందస్తు అరెస్టు చేశారు.

## వి.వి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద

కార్యక్రమం-లింగా భవాని చిన్న దంపతులు
(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి //షేక్ షాకిర్ ::హాలియా








నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్ భవాని పూజాస్టోర్ మరియు భవాని లేడీస్ ఎంపోరియం వారు సాగర్ రోడ్ హాలియా గోడుమడక బజార్లో ని మహా అన్న ప్రసాదం కార్యక్రమం పెట్టించడంజరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాలియా సీఐ.జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు మరియుమావద్దభవాని లేడీస్ ఎంపోరియం పూజాస్టోర్స్ నందుహెూల్సేల్ మరియుర్రిటైల్మా వద్ద: 1 గ్రామ్ గోల్డ్, పూజసామాగ్రి,పెళ్ళిగాజులు, పెళ్ళి వి ఐటమ్స్,ఏడు రకాలనగలుమాలలు, దేవునిపటాలు, యంత్రాలు.లభించును.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న సబ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధిక సంఖ్యలో ప్రజలు వేచి చూడకుండా రిజిస్ట్రేషన్లు , మ్యూటేషన్ డాక్యుమెంట్లను త్వరితగతిన సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వారు నిర్వహిస్తున్న విధుల అడిగి తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి సబ్ రిజిస్టర్ బి కుమార్, రామగుండం సబ్ రిజిస్టర్ తిరుపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరూర్అంగన్వాడి కేంద్రంలోపోషణ మాసం మహాసభ

వలిగొండ సెప్టెంబర్ 13 ప్రజా గొంతుక ప్రతినిధి



మండల పరిధిలోని అరూరు గ్రామంలో అంగన్ వాడి 1వ కేంద్రంలో శుక్రవారం మహాసభ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు అనంతరం గర్భవతులకు పిల్లల తల్లులకు పోషకాహారం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు పోషక విలువలు ఉన్న ఆకుకూరలు మిల్లెట్స్ పాలు గుడ్లు అంగన్వాడి కేంద్రంలో అందజేసే పోషక ఆహారాలను తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం వో ఉదయ్ కిరణ్ సెక్రెటరీ రమేష్ సూపర్వైజర్ ధనలక్ష్మి ఏఎన్ఎం శోభారాణి సంధ్య అంగన్వాడి టీచర్స్ వి సౌజన్య ఆర్ సుజాత పి వేళాంగిణి జి ఎల్లమ్మ శివరాణి ఆశాలు గర్భవతులు పిల్లల తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## ఏచూరి మరణం దేశం లోని విద్యార్థి ,ప్రజానీకానికి తీరని లోటు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:




పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాలలో మాజీ ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర నాయకులు ఎర్రవెల్లి ముత్యం రావు మరియు మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లెల్ల ప్రశాంత్ లు మాట్లాడుతూ,, పూర్వ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు, ప్రగతిశీల ఉద్యమానికి మరియు దేశానికి తీరని లోటు 1974లో ఎస్ఎఫ్ఐ లో చేరిన తను యూనివర్శిటీ సమస్యలపై పోరాడారు. ఎమర్జన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977-78 వరుసగా 3 సార్లు జె ఎన్ యు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని ఆ కాలంలో దేశంలో ఎస్ఎఫ్ఐ ఎన్ని నిర్బంధాలు ఎదుర్కొని బాలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వవిద్యాలయాలలో విజయ బహుట ఎగురవేసిందని తెలిపారు.విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, సామాజిక తరగతుల హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంటులో హక్కుల కోసం , రాజ్యాంగ రక్షణ కోసం పోరాడారని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యుత్తమ యూనివర్సిటీలలో అనేక అంశాలపై సీతారాం ఏచూరితో ఉపన్యాసాలు ఆయన ఆహ్వానించి మరీ ఇప్పించేవారని, అందుకే దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు. వారి మరణం భారతదేశలోని పీడిత తాడిత వర్గాల ప్రజలకు దిగ్బంధాన్ని గురిచేసిందని అన్నారు. ముఖ్యంగా తన చివరి దశబ్ద కాలంలో ఫాసిస్టు మతోన్మాద శక్తుల నుండి దేశ ప్రజలను చైతన్యం చేస్తూ, పార్లమెంట్లో అ ప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ, చైతన్యం వైపు నడిపించిన గొప్ప రాజకీయ యోధుడు తను మరణించడం బాధాకరమని సీతారాం ఏచూరి కి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజకుమార్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, జోష్ణ, ఫాతిమా, ప్రవళిక, సారిక, తదితర విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావాలు ప్రతి ఒక్కరిలో ఉండాలి

వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఎల్లప్పుడూ సహాయం అందిస్తా...
మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చిన్న గేట్ బాబూ జగ్జీవన్ రామ్ ప్రధాన చౌరస్తాలో దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొలిపిన గణేష్ ఉత్సవాలకు తక్షణ ఖర్చుల నిమిత్తం 10,000 వేలు మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ కన్వీనర్ వారి బృందం మాట్లాడుతూ మా కాలనీలో ఆధ్యాత్మిక పండుగల ను పురస్కరించుకొని వినాయక చవితి,విజయదశమి దుర్గామాత,గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల వంటి ఆధ్యాత్మిక పండుగలు అంటే మొదటగా గుర్తుకు వచ్చేది,ఎన్నో సంవత్సరాల నుండి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న వ్యక్తులు కీర్తిశేషులు కర్రే రాములు సేట్ ను గుర్తు చేసుకొని పలుమార్లు విగ్రహాలను కూడా ఇప్పించడం జరిగిందని అన్నారు. వాటి ఖర్చుల నిమిత్తం నగదు ప్రోత్సాహకము ఇచ్చి కూడా ప్రోత్సహించడం జరుగుతుందని కొనియాడారు.వారు మన మధ్యన లేకపోయిన వారి యొక్క కుమారులు విశాల హృదయులు, అజాత శత్రువు యువతకు ఆదర్శులు కర్రె భరత్ కుమార్,బ్లాక్ బి అధ్యక్షులు మా యొక్క వినాయకుని ఉత్సవాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తక్షణమే పదివేల రూపాయలు 10.000/- ఇవ్వడం జరిగింది.వారికి మా యొక్క ఉత్సవ కమిటీ తరపున చిరు సన్మానం చేయడం జరిగిందని తెలిపారు.వారి కుటుంబానికి ఆ వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ వినాయకుడిని ప్రార్థిస్తూ వినాయక ఉత్సవ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు జెట్టిగల్ల బాలకృష్ణ, కర్రె విష్ణు నారాయణ,జానీ,భీంసేన్,యాదయ్య,రవి,మురళి,ప్రవీణ్,

## ఒక తాటిపై తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి

బూటకపు ఎన్కౌంటర్లు అప్రజాస్వామికం.....
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు....
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



బూటకపు ఎన్కౌంటర్లు అప్రజ స్వామికమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం రోజున సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ తండ్రి కలవేని సమ్మయ్య ఇటీవల పరమపదించగా వారి యొక్క దశదినకర్మకు సిపిఐ పార్టీ రాష్ట్రకార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివ రావు హాజరై వారి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు.

అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నిన్న సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శ ఏచూరి మరణించగా వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మరణం యావత్ కమ్యూనిస్టు వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. కమ్యూనిస్టు వామపక్ష ఐక్యతను ఒక తాటిపై తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. ""నక్సలిజం" రాష్ట్రంలో బూటకపు ఎంకౌంటర్లను తీవ్రంగా ఖండించారు. ఒక దేశ హెూమ్ శాఖ మంత్రి అయిన అమితషా ఈ దేశం లో నక్సలిజాన్ని తూడ్చి పెడతామని అనడం ఆ స్థాయిలో ఉండి అలా మాట్లాడటం సరైనది కాదు అని అన్నారు.."హైడ్రా" రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మొట్టమొదటిగా ఈ ప్రభుత్వానికి కమ్యూనిస్ట్ పార్టీ మద్దతుగా పలికింది అని అన్నారు. నాలాలు చెరువుళ్ళల్లో కుంటలల్లో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా లు చేసి అపార్ట్మెంట్ లు పెద్ద పెద్ద విల్లాలు కట్టడం వల్లనే ఈ రోజు హైదరాబాద్ లో వర్షాలు కురిసినప్పుడల్లా ఇండ్లు, రోడ్లు నాలాలు జల దిగ్బంధమై ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, హైడ్రా అందరికి వర్తించాలని అదేవిధంగా పేద ప్రజలు ఆ స్థలాల్లో ఇండ్లు కట్టుకున్నట్లు అయితే వారికి ప్రత్యామ్నాయం చూపించాలని ఆయన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి, నిరాశ్రూలైన పేదవారిని ప్రభుత్వం ఆదుకోవాలని, వరదల్లో ఖమ్మం జిల్లా ఎక్కువ నష్టపోయిందని కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య , కరీంనగర్ సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, పెద్దపల్లి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం , గౌతమ్ గోవర్ధన్, కొయ్యడ సృజన్ కుమార్, మునీర్,విరభద్రం,సమ్మయ్య, ఆరెపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్ కుమార్, కళ్లేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే సంక్షేమ హాస్టల్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకిర్ //నల్లగొండ జిల్లా



బిసి హాస్టల్ విద్యార్థులకు మెస్ ,నిర్వహణ బిల్లులను , భవనాలు అద్దె ( కిరాయి) లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని నల్గొండ జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి వి.రమేష్ కి కార్యాలయం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు కలిసివినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల కు కనీస మౌలిక వసతులను కల్పించటం తో పాటు , అనేక మంది విద్యార్థులు హాస్టళ్లలో ఇబ్బందులు పడుతూ ప్రాణాలు సైతం కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంచాలా బాధాకరంఅన్నారు. పక్కాభవనాలను నిర్మించే విధంగా తక్షణమే ప్రభుత్వం చొరవ చూపాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకుని పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# గురుకుల విద్యార్థుల ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



అత్యుత్తమ ప్రతిభ కనపరచిన మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన గురుకుల పాఠశాల (బాలుర) వీణవంక లోకేటెడ్ హుజురాబాద్ విద్యార్థులు. అండర్-17 మరియు అండర్-14 విభాగంలో మండల స్థాయి ఆటల పోటీలో 8 బంగారు పతకాలు సాధించారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ ,100 మీటర్ల, పరుగులో మరియు షార్ట్ పుట్ విభాగం లో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రిన్సిపల్ ఎం సంపత్ సార్ మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులలో కూడా ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు వీరిని ఇంతటి ఘనవిజయానికి తోడ్పడునటువంటి పి ఈ టి భరత్ కుమార్ ని పాఠశాల సిబ్బంది అభినందించారు

# ఐక్య ఉద్యమాలతోనే విద్యారంగ పరిరక్షణ

డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి
ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి:





ప్రభుత్వం మారినా, విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు హామీ ఇచ్చినా ఇప్పటి వరకు పెద్దగా పురోగతి సాధించలేదని డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యారంగంలో గుట్టలుగా సమస్యలు పేరుకు పోయి నిరుపేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య కొరబడిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించి చేతులు దులుపుకుంటే ఫలితం ఉండదని, విద్యారంగానికి బడ్జెట్ ను పెంచి చిత్తశుద్ధితో పని చేస్తూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించినప్పుడే పురోగతి సాధ్యపడుతుందని తెలిపారు. డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమము సందర్భంగా ఆయన స్థానిక బాధ్యులతో కలిసి మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. విద్యారంగ పరిరక్షణ కొరకు ఇతర ఉపాధ్యాయ సంఘాలతో ఐక్య పోరాటానికి డిటిఎఫ్ పక్షాన కృషి చేస్తున్నామని, ఉపాధ్యాయులు సంఘటితమై పోరాడాలని పిలుపు నిచ్చారు.డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని ఉపాధ్యాయ, ఎంఈఓ, డీఈఓ ఖాళీలను భర్తీ చేసి విద్యా రంగంలో అనవసర ప్రయోగాలకు స్వస్తి పలికి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏలను ప్రకటించి పిఆర్సి అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దోరి రమేష్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ అశోక్ కుమార్ లతో పాటు సీనియర్ కార్యకర్తలు శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ కిషన్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శివ పాలిమర్స్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలి

/తగరం నాగరాజు రైతు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన రైతు తగరం నాగరాజు మాట్లాడుతూ శివ పాలిమర్స్ ప్లాస్టిక్ పైపుల కంపెన నుండి విడుదల అవుతున్న వివిధ రసాయన పదార్థాల వలన వ్యవసాయ బోరుబావులు కలుషితమై వ్యవసాయం చేసుకొనుటకు పశువులను చాదుకొనుటకు వీలు లేకుండా పోయి జీవనం కోల్పోయి పరిస్థితి ఉన్నదని అన్నారు. ఈ కంపెనీ పై తగు చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని ఐతాపురం గ్రామానికి చెందిన రైతు తగరం నాగరాజు కోరారు. నేను డిగ్రీ చదివు పూర్తి చేసుకొని నిరుద్యోగైన నేను కొంతకాలంగా నా కుటుంబం నా యొక్క ముగ్గురు పిల్లలు మా భార్య మా అమ్మ మా తమ్ముడు మా తమ్ముడు భార్య మీ అందరం మాకు వున్న వ్యవసాయ భూమి పొలంపై ఆధారపడి జీవిస్తున్నాము దళిత కుటుంబమైన మాకు వేరే జీవనాధారం లేదు. మాతో పాటు అనుసరించి ఉన్న పొలాలకు సైతం కంపెనీ వ్యర్థ పదార్థాలు ద్వారా పంట నష్టం జరిగి దిగుబడి రాకపోవడం చర్మవ్యాధులు రావడం పశువులు సైతం రోగాల బారిన పడటం చనిపోవడం జరుగుతున్నది కాబట్టి ఇట్టి కంపెనీ మల్కాపురం శివారు నుండి వచ్చే వరదల కాలువకు అనుసరించి ఉన్నందున వర్షాకాలం సమయంలో కాలువ సాగే సమయంలో వ్యర్థ పదార్థాలను కాలువలోకి పంపించడం జరుగుతున్నది. కావున కాలువను అనుసరించి కంపెనీ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కంపెనీ నిర్మాణం చేసుకొని వ్యాపారం చేసుకుంటున్నారు. కంపెనీ యజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని కంపెనీ నిలుపుదల చేయాలని నల్లగొండ పొల్యూషన్ బోర్డ్ అధికారులను వారు కోరారు.

# ఘనంగా గణపతి కుంకుమ పూజలు .....

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కల వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు .వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతిఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని ,వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో వినాయక సేవా సమితి నిర్వాహకులతో పాటు మహిళా మణులు ,భక్తులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13:



మెదక్ జిల్లా. శివంపేట గ్రామంలో క్షేత్రస్థాయి పంటలు పరిశీలించడం జరిగింది. ఏరువాక జోగిపేట్ కేంద్రం నుంచి సైంటిస్ట్ కె.రాహుల్,మండల వ్యవసాయ అధికారి లావణ్య, మరియు ఏఈఓ సుభాష్ , రవి రైతులు పాల్గొనడం జరిగింది. వరీ పంట లో తెగుళ్ల నివారణకు మరియు కాండం తొలుచు పురుగు కి తగు సూచన ఇవ్వడం జరిగింది.

# మండల స్థాయి పోటీలలో విద్యోదయ విద్యార్థులు ప్రభంజనం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




జమ్మికుంట మండలంలోని స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో జరిగిన అండర్ -14, అండర్ - 17 పాఠశాల మండల స్థాయి పోటీలలో విద్యోదయ విద్యార్థులు సాధించిన విజయాలు 200 మీటర్ల పరుగు పందెం (అండర్ 14 ) ప్రథమ స్థానం కే. సాత్విక్ , 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 14 ) ప్రథమ స్థానం ఎం. హేమంత్, 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 17) ప్రథమ స్థానం డి. శ్యాంసుందర్ , షాట్ పుట్ (అండర్ 17) ప్రథమ స్థానం ఎం సిద్ధార్థ, లాంగ్ జంప్ (అండర్ 17) ద్వితీయ స్థానం ఎం నవదీప్, డిస్క్ త్రో (అండర్ 17) ద్వితీయ స్థానం ఎ.సింధూజ,కబడ్డీ (అండర్ 14) ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మొత్తం ఎనిమిది స్థానాలు అందులో ఐదు ప్రథమ స్థానాలు మూడు ద్వితీయ స్థానాలు విద్యోదయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఈ విద్యార్థులందరినీ పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి,డైరెక్టర్ యేబూషి జ్యోతి,డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి,విద్యార్థులందరినీ అభినందించారు. ఇక ముందు కూడా ఇలాంటి విజయాలను సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు.

# పిలుట్ల గ్రామంలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన కటికే అనసూయ దోమడుగు విగ్నేశ్వర భగవాన్ కి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్,శ్రీనివాసు,బుర్ర మురళి, గౌడ్, పెంటమ్మ, రాజు,సంతోష్,బిజిఆర్ యువసేన సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల చేత క్రీడా దుస్తుల పంపిణీ

కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయులు సాంబయ్య
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :






ఓదెల మండలం పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలోని పూర్వ విద్యార్థలు. ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులను ఉత్తేజ పరచడానికి క్రీడా దుస్తుల పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని దుస్తులను పంపిణీ చేస్తూ ఇట్టి అవకాశం కల్పించిన మాకు ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ఈ సహాయం అందించినందుకు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ,, ఇట్టి దుస్తులను పంపిణీ చేసినందుకు పూర్వ విద్యార్థులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకమైనటువంటి సహాయ సహకారాలు అందించినందుకు మా తరపున మా పాఠశాల తరపున మా విద్యార్థుల తరపున మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు

ఈ కార్యక్రమంలో ఇట్టం శ్రీనివాస్, రాగిడిమంగ , రౌతు కవిశ్వర్ ,తుడి రాజేందర్, కల్వల సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# మర్కల్ గ్రామంలో హిందు దళ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజాగొంతుక. కామారెడ్డి/ సదశివ నగర్ ప్రతినిధి. సెప్టెంబర్. 13.24.



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామంలో హిందూధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ ఎస్సై రంజిత్ కుమార్ హాజరయ్యారు హిందూ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు తండూప తండాలుగా వచ్చి అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంపత్ గౌడ్ రాంరెడ్డి నవీన్ సుజిత్ చంద్రం సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ నాయకులకు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13:




మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీయడం చాలా దురదృష్టకరం. టిఆర్ఎస్ నాయకులకు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. హరీష్ రావు గారు మాట్లాడుతూ సర్పంచుల బిల్లులు దారి మళ్ళించారని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఆర్థిక మంత్రిగా జిల్లా మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ వ్యవస్థను నాశనం చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం. నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలు ఉన్న ఆసుపత్రిని 75 పడకు చేసిన చరిత్ర హరీష్ రావుది. టిఆర్ఎస్ పార్టీ నిధులు 1500 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషముగా ఉన్నారు వంద శాతం రైతు రుణమాఫీ చేస్తాము అన్నారు. హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతే ఆడుకుంటాము అన్ని హెచ్చరించారు.ప్రచార మాధ్యమాలు ఈ సమాజానికి ఎంతో అవసరం ప్రజాస్వామ్య వ్యవస్థకు జర్నలిజం అనేది ఆయుధంలా భావించేది కాంగ్రెస్ పార్టీ.టిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో గందరగోళం సృష్టించి కాంగ్రెస్ పార్టీని బదిలాం చేసి ప్రజలు విభజించే రకం చేస్తున్నారు కనుక టిఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లలిత నర్సింగ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపురం మండల అధ్యక్షుడు మల్లేష్, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, కొల్చారం మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల్ ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, శివంపేట్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, మహేష్, నాగేష్, మణిదీప్ విజయ్ కుమార్ యాదవ్,మోహన్ దాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఓటరు జాబితా నోటీసు బోర్డు ఏర్పాటు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13:



మెదక్ జిల్లా. శివంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ వార్డు వారీ ఓటరు జాబితా అన్ని గ్రామాలలో ముసాయిదా నోటీసు బోర్డు పై డిస్ప్లే చేయడం జరిగింది.అలాగే అన్ని గ్రామాల ఓటర్ జాబితా వన్ సెట్ మండల కార్యాలయంలో కూడా నోటీసు బోర్డు పై డిస్ప్లే చేయడం జరిగింది. ఓటర్ల ఎవరైనా ఏదైనా అభ్యంతరాలు సవరణ ఉంటే తెలుపుటకు గాను ఇట్టి కార్యక్రమం లో గ్రామాల లో పంచాయతీ కార్యదర్శులు మండల కార్యాలయంలో ఎంపీడీవో మరియు సిబ్బంది పాల్గొన్నారు

# నిరుపేద వ్యాపారులకు కో- ఆపరేటివ్ సొసైటీల ద్వారా మేలు జరగాలి...

హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియ్యాబానీ,
ఎమ్మెల్యే విజయ రమణారావు
ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి:



నిరుపేద వ్యాపారులకు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా మేలు జరగాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబానీ, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ నూతల కార్యాలయాన్ని వీరులు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద వ్యాపారులను ఆర్థికంగా ఆదుకొని వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా కార్యక్రమాలు నిర్వహించాలని సొసైటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మజాహర్ ఖాస్మి,అతిఖుర్ రహమాన్, అబ్దుల్ రహమాన్, పెద్దపెల్లి మ్యాక్స్ అధ్యక్షులు ఎస్ డబ్ల్యూ ఆయాజ్, సాహిద్ అహ్మద్, జమీర్, ఆదిల్ మరియు పి మ్యాక్స్ సభ్యులు పాల్గొన్నారు. పెద్దపల్లి మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ నూతన కార్యాలయమును పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు మరియు , హజ్ కమిటీ చైర్మన్ శ్రీ అఫ్జల్ బియాబని (ఖుస్రో పాషా ) గారు మరియు మజహర్ ఖాస్మీ చేతుల మీదూగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతీఖుర్రహమాన్ (జన్ సేవా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, చెన్నై), అబ్దుర్రహమాన్ మరియు పెద్దపల్లి మ్యాక్స్ అధ్యక్షులు ఎస్ డబ్ల్యూ అయాజ్, సాయిద్ అహ్మద్,జమీర్, ఆదిల్ మరియు పి మాక్స్ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కేఎస్ఆర్ ట్రస్ట్

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం
కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డె రుక్కమ్మ అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కేఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ముదిరాజ్,స్థానికులు మల్కయ్య,కేశవులు,హనుమయ్య, కుటుంబ సభ్యులు,గ్రామస్తులు మరియు తదితరులు ఉన్నారు.

# ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ బాబు అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో పరీక్షలు చేయించుకోగా అపరేషన్ తప్పనిసరి అని వైద్యులు తెలపగా షేక్ అబ్దుల్ బాబుకి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిది ద్వారా ఒక లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణంలో షేక్ అబ్దుల్ బాబు కి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి..

బండ వెలికిచర్ల గురుకుల పాఠశాలలో ఆరు రోజులు పాటు కొనసాగి ముగిసిన క్రీడా శిక్షణ క్యాంపు
పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): సబ్ జూనియర్ కోకో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోకో క్రీడా పోటీలు సెప్టెంబర్ తేదీ 8 నాడు సరూర్ నగర్ స్టేడియంలో సెలక్షన్ జరిగి ఈ సెలక్షన్లో సెలెక్ట్ అయిన క్రీడాకారులకు బండ వెలికిచర్ల గురుకుల పాఠశాలలో ఆరు రోజులు శిక్షణ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి నియోజక వర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ హాజరై క్రీడాకారులని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత క్రీడారంగంలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రాఖ్యతలు తీసుకోని రావాలని అన్నారు. అదేవిధంగా పాఠశాల ఇంచార్జ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుభాష్ నాయక్,శ్రీ కృష్ణ,చీపిరి శ్రీనివాస్, చీపిరి రఘు,సురేష్ నాయక్, మరియు క్రీడాకారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి కలలుగన్న సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు పోరాడుతాం శీతల రోశపతి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్




బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఆశాజ్యోతి గా నిలిచిన సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని తెలుగువారిలో భారత కమ్యూనిస్టు ఆల్ ఇండియా కార్యదర్శిగా పుచ్చలపల్లి సుందరయ్య తర్వాత ఆ స్థాయిని భర్తీ చేసిన వ్యక్తిగా నిలిచిన ప్రజా విద్యార్థి ఉద్యమ నాయకుడు సీతారాం ఏచూరి గారని తెలంగాణ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి అన్నారు. హుజూర్ నగర్ టిడిపి కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏచూరి మరణం సిపిఎం పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అత్యంత మేధావిని దేశం కోల్పోయిందని అన్నారు. సీతారాం ఏచూరి గత 50 ఏళ్లుగా సిపిఎం పార్టీలో అత్యంత చురుకుగా కీలకంగా సిద్ధాంతానికి కట్టుబడి నిబద్ధతతో ఎన్ని కష్టాలు ఒడిదుడుకులు వచ్చిన మొక్కవోని దీక్షతో విప్లవ సాధన కోసం కార్మిక కర్షక పక్షపాతిగా తుది శ్వాస వదిలేవరకు పోరాడిన గొప్ప వ్యక్తిత్వం గల ఏచూరి ఆశయ సాధన కోసం కట్టుబడి ఉంటామని ఏచూరి కలలుగన్న సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు పోరాడుతామని అన్నారు. నేడు భారతదేశంలో మతోన్మాదం ప్రైవేటీకరణ ప్రజానీకానికి పెను ప్రమాదంగా మారాయని ఏచూరి స్ఫూర్తితో మతోన్మాదంపై ప్రైవేటీకరణ పై జరిగే పోరాటాల్లో నిలబడతామని.దేశం గొప్ప మేధావిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# బహుజన స్టూడెంట్స్‌యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షుడిగా పెంబర్తి భరత్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 13/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బి ఎస్ యు (బహుజన స్టూడెంట్స్ యూనియన్) మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ తెలిపారు మండల అధ్యక్షుడిగా పెంబర్తి భారత్ ఉపాధ్యక్షుడిగా పరకాల రాజ్ కుమార్ పదిమంది సభ్యులతో ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయకపోయింది స్కాలర్షిప్, ఫీజు రిమాండ్మెంట్స్ విడుదల చేయడంలోను ప్రైవేటు, పాఠశాలల్లో మరియు కాలేజీలలో అధిక ఫీజులు నియంత్రణ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తొందరగా ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజుల నిర్ధారణ నియంత్రణ కమిటీని అమలు చేసే విధంగా చర్యలు తీసుకో వాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యార్థి నాయకులు కార్తీక్, సాయి, నాగరాజు, అరవింద్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి కి ఘనంగా నివాళి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13 :



సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అనారోగ్యంతో గురువారం మరణించారు. ఈ సందర్భంగా శివ్వంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివార్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్థాయిలో రాజకీయాలపై సరైన విశ్లేషణలతో పార్టీ ఎదుగుదాలకోసం నిరంతరం కృషి చేసిన ఏచూరి లేకపోవడం పార్టీ తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వాలు తీసుకొస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు తీసుకొస్తున్న అనేక సందర్భాలలో రాజీ లేని పోరాటాలు ముందుకుతీసుకెళ్లిన గొప్ప నాయకుడు అయన అన్నారు. తెలుగు రాష్ట్రంలో పుట్టి, ఢిల్లీ నుండి దేశ రాజకీయాలనే ప్రభావితం చేసేలా ఏదగడం అంటే అయన కృషి, పట్టుదాల, త్యాగం అంతులేనిదని పోరాటాల సమయంలో అనేక అటుపోట్లు వచ్చిన దేనికి లొంగకుండా పార్టీ ఎదుగుదాలకు అహర్నిశలు పోరాడిన వ్యక్తి లేకపోవడం అంటే పార్టీ నమ్మలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , శంకర్,కుమార్,వసంత తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని బయటపెట్టినందుకే తనను విధులనుంచి తొలగించారు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ జూనియర్ కాలేజ్ (బాలికలు) నందు గురువారం దినసరి కూలి పై పనిచేస్తున్న వాచ్ మెన్ జానీ పాషా ను ప్రిన్సిపల్ రెహనా బేగం విధుల నుంచి తొలగించడంతో శుక్రవారం జానీ పాషా కుటుంబంతో సహా కలిసి తన ఆవేదనను మీడియా ముందు వ్యక్తం చేశారు. మైనార్టీ గురుకులం హుజూర్నగర్ నందు స్థాపించిన నాటి నుండి తాను విధులు నిర్వహిస్తున్నానని తాను చేస్తున్న మైనార్టీ గురుకులంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వీడియోలు ఆడియోలతో సహా బహిర్గతం చేయడం జరిగిందని అవినీతిని నిర్మూలించేందుకు తాను ప్రయత్నిస్తుంటే తనను విధుల నుంచి తొలగించినారని నాన్ టీచింగ్ పోస్టులకు లక్షల్లో వసూలు చేసిన విషయంపై ఆడియో టేపులను, వీడియోలను, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ప్రతులతోసహా బహిర్గతం చేయడం జరిగిందని అందుకు తనకు వ్యతిరేకంగా అవినీతిని ప్రశ్నించినందుకు తనను తొలగించడం జరిగిందని ఉన్నతాధికారులు స్పందించి ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఆడియో టేపులలో బహిర్గతంగా డబ్బులు డిమాండ్ చేసిన వారిని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

తనకు ఎవరైనా డబ్బులు ఇచ్చారని నిరూపిస్తే రాజీనామా చేస్తా ప్రిన్సిపల్ యం డి రెహనా బేగం.




మైనార్టీ గురుకుల ప్రిన్సిపల్ యం డి రెహనా బేగం వివరణ కోరగా 31/08/2024న రాత్రి సమయంలో ఒక ప్రైవేట్ వ్యక్తిని విద్యార్థుల నివాసంలోకి మగ సెక్యూరిటీ గార్డ్ (రోజువారీ వేతనాలు) షేక్.జానీ పాషా అనుమతించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. భారీ వర్షం మరియు ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేదని అలాంటి వ్యక్తి రాత్రి సమయంలో హాస్టల్ ఆవరణలోకి అకస్మాత్తుగా ప్రవేశించడంతో, విద్యార్థులు (బాలికలు) భయాందోళనకు గురై వెంటనే తనకు మరియు వారి తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇచ్చారు. అనుమతి లేకుండా సదరు సంస్థలో మేల్ సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న షేక్ జానీ పాషా ప్రైవేట్ వ్యక్తిని అనుమతించినట్లు, విద్యార్థుల తల్లిదండ్రుల నెంబర్లు సేకరించి నిజం వాస్తవం గ్రూప్ తయారు చేసి అందులో తన గురించి తప్పుగా పోస్టులు పెట్టారని తనకు ఎవరైనా డబ్బులు ఇచ్చారని నిజం నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె తెలియజేశారు.

# కమిటీలతో కాలయాపన చేయకుండా వర్గీకరణ వెంటనే చేపట్టాలి

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబుమాదిగ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు కమిటీ వేసి ఆ కమిటీకి చైర్మన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని నియమించడం హర్షణీయమని ప్రభుత్వ కమిటీలతో కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ కోరారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు రేవంత్ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సాక్షిగా మాట ఇవ్వడం హర్షణీయమన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కమిటీని వేసి ఆ కమిటీకి చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాదిగ జనాభా అధికంగా ఉందని జనాభాకు అనుగుణంగా మాదిగల వాటాను మాదిగలకు అందివ్వాలన్నారు. 2000 సంవత్సరంలో అమలు చేసిన విధంగా వర్గీకరణ అమలు చేయాలన్నారు. మాదిగలు అధికంగా మాలలు తక్కువగా ఉన్నారు కాబట్టి ఎవరికి తగినట్లు వారి వాటాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేయకుండా ఉషామెహ్రా కమిషనర్, రాంచందర్ కమిషన్ సిఫార్సులను పరిగణలోకి తీసుకొని ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాట్లడుతూ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ కమిటీలను వేసి దిమ్మెలు కట్టి జెండాలు ఆవిష్కరించి ఎమ్మార్పీఎస్ తెలంగాణాను బలోపేతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలని కమిటీల పేరుతో మాదిగలను మోసం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్, రాష్ట్ర కార్యదర్శి దంతాల వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెళ్ళచెర్వు ముక్కంటి, గుడెపురి ఉపేందర్, టమయ్య చిన్నపంగి నాగరాజు, ప్రసాద్, చింత సెదులు తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 13 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో చాకలి బాలేష్ గారి భార్య రేణుక కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరావు ,తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల ఇందిరా శ్రీనివాస్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు జగ్జీవన్ రెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్ ,తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల సంధ్యారాణి శివకుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, తాజా మాజీవార్డు సభ్యులు గుండు శంకర్ ,చాకలి శ్రీనివాస్ ,గొల్ల యాదగిరి గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# రామాజీపేట గ్రామంలో అత్యవసర వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండల పరిధిలో గత 15 రోజులలో రామాజిపేట్ గ్రామం లో 3 డెంగీ కేసులు , సీజనల్ వ్యాధులు రావడం వల్ల గ్రామంలో వైద్య శిబిరం ద్వారా మండల వైద్యాధికారి %సతీ% సతీష్ కుమార్ గ్రామంలోని జ్వరాలు, ఒళ్ళు నొప్పులతో ఉన్న 66 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ గ్రామంలో నిన్న రాత్రి గ్రామ ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ఆధ్వర్యంలో ఫాగింగ్ చేయించడం, ఈరోజు 51ఇళ్లలో పైరేత్రం స్ప్రే,బయట మెలాతిన్ స్ప్రే, నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల హెచ్ఈఓ సాగర్ రావు హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ పంచాయతీ సెక్రటరీ మహేష్ ఏఎన్ఎం జలజ అంగన్వాడీ టీచర్ లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనంలో భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలి

ఎస్సై కిన్నెర రాజశేఖర్

ప్రజా గొంతుక సెప్టెంబర్ 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గంలో ములకలపల్లి మండల స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్.వినాయక నిమజ్జనం జరిపించే భక్తులు నిమజ్జన సమయంలో చిన్నపిల్లలు,ఆడవాళ్లు మరియు వృద్ధుల విషయంలో జాగ్రత్త పాటించాలి అనీ ములకలపల్లి మండల ప్రజలకు తెలియజేశారు.నీటిలో నిమజ్జనం చేసే సమయంలో ఎవరు పడితే వాళ్లు నీటిలోకి దిగరాదని,ఈత వచ్చిన వాళ్ళు మాత్రమే నీటిలో దిగి కార్యక్రమాన్ని జరిపించుకోవాలని,పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని,ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా సంతోషకరమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని భక్తులకు తెలియజేశారు.ఎవరైనా నియమ నిబంధనలను అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన చర్య తప్పదని తెలియజేశారు.నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన తగు ఏర్పాట్లు పర్యవేక్షణకు సంబంధిత అధికారులను మాట్లాడి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ కమర్షియల్ షాపుల వేలం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వి. శ్రీనివాస్ సంయుక్త సంచాలకులు వరంగల్ అధ్యక్షతన వి పద్మావతి పర్సన్ ఇంచార్జ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, చౌటుప్పల్ ఏ సబిత జిల్లా మార్కెటింగ్ అధికారి యాదాద్రి భువనగిరి వి అశోక్ డిఈ నల్గొండ సమక్షంలో ఏర్పాటు చేసిన నూతన కమర్షియల్ షాపుల,(12) మరియు మెట్లెకిల్ల షట్టర్ వేలంపాటలో పాల్గొన్న వారికి కింద తెలిపిన విధంగా కేటాయించారు. 1 పొన్నాల శైలజ 2 పివాడ అజయ్ కుమార్ 3 బాతరాజు సాయికుమార్ 4 రుద్రాక్ష వెంకన్న 5 షేక్ సయ్యద్ 6 గుండెగోని లింగస్వామి 7 ఏర్పుల సంజన 8 ఏర్పుల యాదగిరి 9 కేతరాజు మల్లేష్ 10 గుండెబోయిన వెంకటేశం 11 మహమ్మద్ సమీద్. 12 అప్పం మధుసూదన్ 13 అప్పం ఉపేందర్ పైన కేటాయించబడిన షాపుల వారు నేటి నుండి ఐదు రోజులలో అగ్రిమెంట్ చేసుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల యోహాన్ అయిత రాధాకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఏబుసి సంపత్ సహాయ కార్యదర్శి ఎం డి ఖాజా ఖాన్, కోశాధికారి దయ్యాల సుధాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం.

ఏ డి ఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల జిల్లా.




జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్,సబ్,డివిజన్ విద్యుత్ శాఖ వారి పరిధిలో14.09.2024 శనివారంన33/11కె.విఉండవెల్లి,అలంపూర్ క్రాస్,రోడ్స్,మరియుమారమునగాలసబ్–స్టేషన్లుమెయింటనెన్స్,మరియు11కె.విఫీడర్లకులైనుక్రిందఉన్నటువంటి చెట్టు కొమ్మలు కొట్టివేతజరుగుతుందనీకావున ఉదయం 09:00 నుండి11:00గంటలవరకువిద్యుత్ సరఫరాకు అంతరాయంఉంటుందనీ,కావునఉండవెల్లిమండలవిద్యుత్,వినియోగదారులందరూ,పైవిషయాన్నిగమనించివిద్యుత్,శాఖఅధికారులకుసహకరించగలరనీ,విద్యుత్,శాఖఏడిఈ,సయ్యద్ చిన్న మబ్బుల్ భాష, ఉండవెల్లి మండల ఎఇ ఎస్.శివకుమార్,లుతెలియజేశారు.అలాగే,14.09.2024 న 33/11కె.విమానవపాడు జల్లాపురం మరియు శ్రీనగర్ సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్,మరియు 11 కె.వి ఫీడర్ల లైన్ల కింద ఉన్నటువంటి చెట్ల కొమ్మలు నరికివేత కార్యక్రమంచేస్తున్నందున ఉదయం9.00గంటల నుంచి 11.00 గంటల వరకువిద్యుత్,సరఫరాలోఅంతరాయంఉంటుందని,కావునమానవపాడు మండల విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్,శాఖఅధికారులకు సహకరించగలరని ఏ డి ఈ చిన్న మక్బుల్ పాషా, మానవపాడు మండల ఏఈ సత్తార్ భాషలు తెలియజేశారు.అలాగే 14 09 2024 న 33/11 కెవి శాంతినగర్ మరియు రామాపురం సబ్,స్టేషన్లమెయింటెనెన్స్, మరియు 11 కెవి పీటర్లలైన్లకిందఉన్నటువంటిచెట్లకొమ్మలనరికివేతకార్యక్రమంఉన్నందు వలనఉదయం9.00 గంటల నుంచి11.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలోఅంతరాయంఉంటుందని,కావునవడ్డేపల్లిమండలప్రజలందరూ పై విషయాన్ని గమనించివిద్యుత్,శాఖ అధికారులకుసహకరించగలరనిఏడిఈ,మక్బుల్,భాష,శాంతినగర్ఏఈ,డి.చిన్నసుబ్బరాయుడులుపత్రికప్రకటన ద్వారా తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది రూ పోందించిన ఓటర్ ముసయిదా లో మీ పేర్లు చెక్ చేసుకోండి.

**ప్రతి జీపీ లో ముసయిదా ఉంది.**

**కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి సెప్టెంబర్.13.24.**

పత్రికా ప్రకటన గ్రామ పంచాయతీలకు రెండవ సాధారణ ఎన్నికలు 2024లో నిర్వహించుటకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కామారెడ్డి గారి అనుమతితో జిల్లాలోని 535 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ వార్డు వారి రూపొందించబడిన ఓటర్ల జాబితాను ఈరోజు 13.09.2024 న అన్ని గ్రామ పంచాయతీలలోని నోటీసు బోర్డుల వద్ద , మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నోటీసు బోర్డు వద్ద మరియు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం %×ఙూజ% నందు పబ్లిష్ చేయనైనది.తేదీ 22 02 2024 రోజున ప్రచురించిన ఆయా అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలను ప్రామాణికంగా చేసుకొని గ్రామపంచాయతీ కార్యదర్శులు తమకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలోని పేర్లను గ్రామపంచాయతీలలోని వార్డులకు ఇంటి నెంబర్ వారి వరుస క్రమంలో చేర్చి వారి వారి ఓటర్ల జాబితాను తయారుచేయగా, %వీూణా% మరియు జిల్లా సహాయ ఎన్నికల అధికారి గార్లు %ఠవ౯ాశీశ్రీశ్రీ% నందు అప్లోడ్ చేయగా, గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి కామారెడ్డి గారు %ఠవ౯ాశీశ్రీశ్రీ% నందు ఆమోదించనైనది. ఇట్టి ముసాయిదా ఓటర్ల జాబితాను ఈరోజు ప్రజల పరిశీలనార్థం ప్రచురించనైనది. జిల్లా లోని మొత్తం గ్రామీణ ఓటర్ల సంఖ్య 636300 (పురుషులు %-% 306538, స్రీలు- 329747, ఇతరులు %- 15)%ఆయా గ్రామీణ మండలాల వారీగా ఓటర్లు క్రింది విధంగా కలవు. ఇట్టే ముసాయిదా జాబితాల నందు తమ పేర్లు సరైన విధంగా నమోదు అయినవి లేనిది ప్రతి ఓటరు ఆయా గ్రామపంచాయతీల నోటీసు బోర్డులలో ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించుకొని ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తేదీ: 14. 09. 2024 నుండి 21. 09. 2024 వరకు ఇవ్వగలరని తెలియపరచనైనది. తేదీ 18-09-2024 రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ గారు జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు గ్రామ పంచాయతీ వార్డు వారి ముసాయిదా ఓటర్ల జాబితా గురించి తెలియపరిచెదరు . తేదీ:19-09-2024 రోజున ఆయా మండల కేంద్రాలలో ఎంపీ డి ఓ లు రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ వార్డు వారి ముసాయిదా ఓటర్ల జాబితా గురించి తెలియపరచడం జరుగుతుంది.తేదీ 26.09.2024 లోగా అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి గారు పరిష్కరించి తేదీ 28.09.2024 రోజున గ్రామ పంచాయతీ ల యొక్క తుది ఫోటోతో కూడిన ఎలక్టోరల్ జాబితాను జిల్లా పంచాయతి అధికారి గారు ప్రచురిస్తారు.గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాప్రచురణ అధికారి మరియుజిల్లా పంచాయతీ అధికారి కామారెడ్డి

| S.No | Mandal Name | Men | Women | Others | No. of Mapped Voters |
|---|---|---|---|---|---|
| | ▲ 1 ▼ | ▲ 2 ▼ | ▲ 3 ▼ | ▲ 4 ▼ | ▲ 5 ▼ |
| 1 | Banswada | 13891 | 15033 | 2 | 28926 |
| 2 | Bhiknur | 18311 | 19926 | 2 | 38239 |
| 3 | Bibipet | 9940 | 10679 | 0 | 20619 |
| 4 | Bichkunda | 19661 | 20492 | 5 | 40158 |
| 5 | Birkoor | 9358 | 10473 | 0 | 19831 |
| 6 | Domakonda | 11278 | 12650 | 0 | 23928 |
| 7 | Gandhari | 19489 | 19929 | 0 | 39418 |
| 8 | Jukkal | 17945 | 18050 | 0 | 35995 |
| 9 | Kamareddy | 8651 | 9637 | 0 | 18288 |
| 10 | Lingampet | 17939 | 19263 | 1 | 37203 |
| 11 | Machareddy | 16655 | 18432 | 1 | 35088 |
| 12 | Madnur | 22917 | 23052 | 0 | 45969 |
| 13 | Naga_Reddipet | 11770 | 13426 | 0 | 25196 |
| 14 | Nasurullabad | 9752 | 11075 | 0 | 20827 |
| 15 | Nizamsagar | 13160 | 14711 | 1 | 27872 |
| 16 | Pedda Kodapgal | 8048 | 8114 | 1 | 16163 |
| 17 | Pitlam | 16835 | 17849 | 2 | 34686 |
| 18 | Rajampet | 10569 | 11437 | 0 | 22006 |
| 19 | Ramareddy | 13090 | 14505 | 0 | 27595 |
| 20 | Sadasivanagar | 15577 | 16848 | 0 | 32425 |
| 21 | Tadwai | 12087 | 13486 | 0 | 25573 |
| 22 | Yellareddy | 9615 | 10680 | 0 | 20295 |
| | Grand Total | 306538 | 329747 | 15 | 636300 |

## సెప్టెంబర్ 23న జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్ విజయవంతం చేదాం

రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి చంద్రయ్య కార్మికులకు పిలుపు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో




ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ 23 మరియు 24 తేదీలలో శంషాబాద్ లో జరుగుతున్నాయి సెప్టెంబర్ 23న తుక్కుగూడలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్ ను కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి చంద్రయ్య పిలుపునిచ్చారుశుక్రవారం నాడు రాజేంద్రనగర్ ఏ ఆర్ దేవరాజు భవన్ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారుమన ఆర్థిక విధానం ప్రజల కోసమా లేదా లాభాల కోసం మానే అంశం పైన ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సెమినార్ తుక్కుగూడలో ఏర్పాటు చేస్తున్నట్లు దీనికి ముఖ్య వక్త ప్రొఫెసర్ కె నాగేశ్వర్ వస్తున్నారు అని ఆయన తెలిపారుసంస్థల పైన సమాజం పైన మంచి అవగాహన కలిగిన ప్రొఫెసర్ నాగేశ్వర్ ఈ అంశం పైన అనార్కలంగా మాట్లాడు తారని ఆయన తెలిపారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగడం చాలా సంతోషమని ఈ సమావేశాలను జిల్లాలో విజయవంతం చేయడానికి ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని గోడ రాతలు పత్రిక ప్రకటనలు విరివిగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారుజిల్లాలో రాబోయే కాలంలో ఏఐటియుసిని అభివృద్ధి చేయడానికి ఈ కౌన్సిల్ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ కే చంద్ యాదవ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ఎస్ మల్లేష్ వడ్ల సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు టి నరసింహారెడ్డి హరి సింగ్ నాయక్ ఆర్టీసీ వెంకన్న దాసరి ప్రసాద్ సక్రు నాయక్ మద్దిలేటి రాములు గౌడ్ శ్రావణ్ కుమార్ కేతరాజు నరసింహ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రమదానం తో పచ్చదానం.

జిల్లా కలెక్టర్. ఆశీష్.
ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి సెప్టెంబర్ 13.24.



శ్రమదానంతో పరిసరాలు పచ్చదనంతో వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అన్నారు. శుక్రవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో వివిధ శాఖ అధికారులు, సిబ్బంది శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ లను ఎరివేయడం జరిగింది. భవన సముదాయం ప్రాంగణంలోని పలు ప్రాంతాలను వివిధ శాఖలకు గతంలో వాటి పరిరక్షణకు చేయడానికి కేటీయించడం జరిగింది. భవన సముదాయం కలియ తిరుగుతూ గార్డెన్ నిర్వాహకులకు పలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యాలయాల్లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. వివిధ శాఖల సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాలలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వయంగా ప్లాస్టిక్, చెత్తను తొలగించారు.కలెక్టర్ వెంట అదనపు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా ప్రతిష్ట బందోబస్తు

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్
హెలిప్యాడ్, శంకుస్థాపన, మీటింగ్ ప్రాంతాల పరిశీలన
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



నేడు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలోని నంది మేడారం వద్ద హెలిప్యాడ్, కాచపూర్, పెద్దపల్లి, రంగాపూర్, రాఘవపూర్, కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్.,తో కలిసి భద్రత ఏర్పాట్లు , బందోబస్తు ఏర్పాట్లను నంది మేడారం లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, ధర్మారం, కాచాపూర్, పెద్దపల్లి రంగాపూర్, రాఘవ పూర్ లలో పలు సబ్ స్టేషన్ ల భూమి పూజ, శంకుస్థాపన చేసే స్థలాలు, ధర్మారం లోని వ్యవసాయ మార్కెట్, పెద్దపల్లి జెండా చౌరస్తా లలో సభ వేదికలను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజకీయ వేత్త.. సీతారాం ఏచూరి

మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: నిస్వార్థ రాజకీయ వేత్త, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం భారతదేశ రాజకీయాలకు తీరని లోటు అని, భారతదేశం గర్వించదగ్గ ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ అన్నారు. శుక్రవారం ములకపాడు యలమంచిలి సీతారామయ్య భవన్లో జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభలో ఆయన పాల్గొని, ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యలమంచి రవికుమార్ మాట్లాడుతూ 1974లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన ఏచూరి 1975లో జే ఎన్ యు విద్యార్థి గా ఉన్నప్పుడు సిపిఐ లో చేరి జేఎన్ యు స్టూడెంట్స్ యూనియన్ కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికై ప్రకాష్ కారతో కలిసి జె ఎన్ యు ను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా జాతీయ అధ్యక్షుడిగా పని చసిన ఏచూరి 1984లో సిపిఐఎం జాతీయ కమిటీలోకి వెళ్లారని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారిగా రాజ్యసభలో అడుగుపెట్టిన ఆయన అనేక ప్రజా సమస్యలపై తనదైన శైలిలో వామపక్ష గొంతును వినిపిస్తూ పెద్దల సభలో మంచి గుర్తింపు పొందారని అన్నారు.1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలక పాత్ర పోషించడంతోపాటుగా, 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ఏచూరిది ముఖ్య భూమిక అని గుర్తు చేశారు. రచయితగానూ 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు తెలియజేశారు. పార్టీ అధికారిక పత్రిక పీపుల్స్ డెమోక్రసీ పత్రికకు సుదీర్ఘకాలం సంపాదకులుగా పనిచేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని అలాంటి మహోన్నత వ్యక్తి ఈరోజు మన ముందు లేకపోవడం బాధాకరం అని, సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు సాగించాలని సిపిఎం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సరియం కోటేశ్వరరావు,కోర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, మహమ్మద్ బేగ్, గుడ్ల సాయిరెడ్డి, కాక కృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు బోల్లి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి, తెల్లం ధర్మయ్య, త్రినాథ్, బైరెడ్డి సతీష్, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

హిందీ పండిట్ డాక్టర్ మధుసూదన్ రావు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: హిందీ భాష పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని హిందీ భాషా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హిందీ పండిట్ డాక్టర్ మధుసూదన్ రావు హిందీ భాషా దినోత్సవం సందర్భంగా అన్నారు. నర్సాపురం గ్రామం లోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నాడు హిందీ దివస్ ను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమం లో హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ నాంపల్లి మధుసూధన రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 14 న హిందీ దివస్ జరుపుకుంటామని హిందీ భాషపట్ల అందరూ అవగాహన కల్గి ఉండాలని, భాషా నైపుణ్యలను పెంపొందించుకోవాలని అది మన జీవన శైలిని మార్చు తుందని తెలియచేసారు.హిందీ దివస్ ను పురస్కరించుకొని మరొక హిందీ ఉపాధ్యాయులు శేషయ్య సహకారం తో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించడమైనది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా హిందీలో పాటలు పాడటం , ప్రసంగాలు ఇచ్చారు. హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు నివారణ అదుపు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 13/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం హైదరాబాద్ కు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు గాజె రాజేందర్ , మారేపల్లి మోహన్, దైనంపెల్లి కరణ్ బాబు,చల్ల శ్రీనివాస్ రెడ్డిలను హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు

# గిరిజన పాఠశాలను తనిఖీ చేసిన డిటిడిఓ



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా ట్రైబల్ అధికారి కమలాకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న పలు సమస్యలను ప్రధానోపాధ్యాయులు బాలచందర్ ను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులకు నీటి వసతి కల్పించాలని,ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని,శిథిలా వ్యవస్థలో ఉన్న పాత బిల్డింగును కూల్చివేయాలని సూచించారు.అదేవిధంగా పాఠశాల అధ్యాపక బృందం జీతాల విషయంలో ప్రతినెల వచ్చేలా చేయాలని అన్నారు.ఇప్పటికే మూడు నుంచి నాలుగు నెలల వరకు జీతాలు సమయానికి రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే డిటిడిఓ స్పందించి ప్రతినెల మీకు జీతాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని అన్నారు.ఈ సంవత్సరం 10వ,తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం గోపాల్, రాజు,చందర్,బాల్ రాజు, హరిప్రసాద్,పాండు,మోహన్, బాలమణి,ఘంటసాల పెంటయ్య, బాల్య,పురుషోత్తం,రాజా,రాము, హాస్టల్ సిబ్బంది,విద్యార్థులు ఉన్నారు.

# బీసీ సంగం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండల కేంద్రంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు బీసీ మండల అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్ పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు గోవిందుల ఎల్లస్వామి ఆధ్వర్యంలో ఓదెల మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీసీ ముద్దు బిడ్డ బీసీ ల వెనుకబాటు గురించి తన జీవిత కాలం పోరాడుతున్న విషయం తెలిసిందే..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి ఎన్నో మార్పులు తీసుకువచ్చిన ఘనత కృష్ణన్న ది అలాగే పెద విద్యార్థుల పెద్దన్న గా వారి ఫీజు రియాంబర్స్ మెంట్, తెలంగాణ లో వెంటనే కులగనన చేసి లోకల్ బాడీ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసారు. పాలకులు బీసీ లను బిచ్చగాళ్ళను చేశారని కొనియాడారు. మంత్రి వర్గ విస్తరణ లో బీసీ కుడా ప్రాధాన్యత కల్పించాలి ఎన్నో కార్యక్రమాలు చేస్తు బీసీ ల వెనుక బాటు కై పోరాటం బీసీ టైగర్ కృషన్న కే దక్కుతుంది అని మండల బీసీ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమం లో బుద్దే కుమారస్వామి, పోలోజు రమేష్, బిరం రవి, పిట్టల శివ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:




ఓదెల మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయడం జరిగింది. గురువారం హైదరాబాదులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి జరగా శుక్రవారం హైదరాబాద్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటి ముట్టడి పిలుపునివ్వగా అందులో భాగంగా ఓదెల మండలం అక్రమ అరెస్టులు చేయడం జరిగిందని. ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసి ప్రతిపక్ష నాయకులను మాజీ మంత్రులు ఎమ్మెల్యేలపై దాడులే హేయంగా ఇండ్ల పై దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ రాష్టములో పోలీస్ పాలన జరుగుతుందని, వెంటనే నిన్న కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేసిన అరికెపూడి గాంధీ అతని కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి గంట రాములు,యూత్ మండలాధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, అరెల్లి మొండయ్య,గౌడ్,కనికిరెడ్డి సతీష్,రౌతు జలపతి,జోంగోని వెంకటేష్ గౌడ్,తీర్తల కుమారస్వామి,చింతం మొగిలి, మద్దెల శ్రీనివాస్,గడ్డం శ్యామ్,రంగు రంజిత్ భోగి సదానందం,పరశురాములు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**ప్రజా గొంతుక ప్రతినిధి**

**బచ్చన్నపేట మండలం**




హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి మరియుజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిహౌజ్ ఆరెస్ట్ చేసిన దాన్ని ఖండించినందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అనుచరులను ముందస్తు అరెస్టు చేసిన బచ్చన్నపేట పోలీసులు. పిఎసిఎస్ చెర్మెన్ పులిగిల్ల పూర్ణచందర్, యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ ,కోఆప్షన్ నెంబర్, ఎండి షబ్బీర్ , సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగల కరుణాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎండి జావిద్, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ సతీష్, బొడిగం గోవర్ధన్ రెడ్డి , తప్పెట్ల వినోద్ కుమార్ లను అరెస్టు చేశారు, అనంతరం మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల పైన కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని అన్నారు.

# గణపతి పూజలో పాల్గొన్న దాసరి ఉష

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం లోని గూడెం,నాంసంపల్లి,కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలో సుల్తానాబాద్ మండలం లోని చిన్న కాల్వల ఉప్పరప్పల్లి , పలు గ్రామాల్లో గణపతి పూజలో పాల్గొన్న పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉషని ప్రజలందరూ ఘనంగా స్వాగతించి వారికి శాలువాలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడెం సర్పంచ్ ఎల్ల స్వామి, చిన్నకాల్వాల ఎంపీటీసీ గుర్రం సంపత్,సుగ్లంపల్లి యూత్ ప్రెసిడెంట్ బల్ల ప్రశాంత్ , భీరం రవి , గురం సాయివంశీ, చిట్టవేని వీణిత్, శ్రీకాంత్, బి ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి 5000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతుని కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మైపాల్, సాయి,తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్లో జరిగిన పట్టణ కార్యవర్గ దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చరిత్రను బిజెపి వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని తెలంగాణలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్ధ%శీ% మొహిద్దిన్, కామ్రేడ్ ధర్మ బిక్షం పిలుపుతో ప్రజలంతా నిజాం వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. దొరలు, భూస్వాముల లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని అన్నారు. నాడు నైజాం తోత్తులుగా ఉన్నవాళ్లే నేడు బిజెపి ముసుగులో మతం రంగు పులిమితే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈనెల 11 నుండి 17 వరకు సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 11 నుండి మేళ్లచెరువు మండలం చింతలపాలెం నుండి ప్రారంభమై హుజూర్నగర్ నియోజకవర్గంలో మండలాలన్నీ సిపిఐ అమరవీరుల మార్గ స్తూపాలను నివాళులర్పిస్తూ 12 న తుంగతుర్తి, తిరుమలగిరి మండలాలలో అమరవీరు స్థూపాలకు నివాళులర్పిస్తూ 13న సూర్యాపేటలో కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం విగ్రహం దగ్గర సభ ఏర్పాటు చేసి ముగించామని తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర నాయకులు అనంతుల మల్లేశ్వరి పట్టణ కార్యదర్శి బూరవెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, రేగట్టి లింగయ్య, నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి కి ఘన నివాళులు

**ప్రజా గొంతుక ప్రతినిధి**

**బచ్చన్నపేట మండలం.**



బచ్చన్నపేటలోని అతిథి గృహంలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జరిగిన సంతాప సభకు సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన ముఖ్య అతిథి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి సిపిఎం పార్టీ ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు, సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని సిపిఎం పార్టీ ఉద్యమాలను



వామపక్ష ఉద్యమాలను చేయడంలో ఆయన కీలక పాత్ర వహించండి అలాగే 2005 నుండి 2017 వరకు రాజ్య సభ సభ్యునిగా పార్లమెంటులో తన గలాన్ని విప్పి ప్రజలకు ఉపయోగపడేటువంటి చట్టసభలో చట్టాలు చేసే దాంట్లో కీలకమైనటువంటి పాత్ర పోషించి ప్రజలలో తనదైన ముద్రను వేసుకున్నడని అటువంటి గొప్ప మేధావి లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండ కింది బాల నారాయణ రావుల రవీందర్ రెడ్డి మిన్నలపురం ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, రామగళ్ళ అశోక్ ,బైరగోని బలరాములు, అన్నేబోయిన శ్రీనివాస్, తాడెం రాములు, అన్న బోయిన రాజు, గోలకొండ రాజు, బోదాసు సుధాకర్, పొన్నాల రాజవ్వ, చుక్కం సులోచన, గోల్కొండ ఈదమ్మ ,గంధమాల నవనీత ,కర్ర మమత, నిర్మల లక్ష్మి రాణి ,కవిత శైలజ, అంజమ్మ, పోచమ్మ ,పాకాల కవిత, కొలుగూరి సులోచన, శ్రీలత తదితరులు పాల్గొన్నారు .

# గణేష్ మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రంలోనీ ఇంద్ర నగర్ కాలనిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సిద్దివినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 7 వరోజు పూజ కార్యక్రమంలో అన్నదాత రసూల్ బండారి,విగ్రహ దాత గంధమాల సూర్య కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అన్న ప్రసాద దాత రసూల్ బండారి మాట్లాడుతూ అన్ని దానలకన్న అన్నదానం గొప్పది అని స్వామి వారి కృపతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అనంతరం దాత రసూల్ ను కమిటీ సభ్యులు అభినందించారు లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల్ మాల,సమ్మేశ్వర్,భాస్కర్,కార్తీక్,చందు,సూర్యప్రకాశ్,తదితరులు పాల్గొన్నారు...

# అన్న దానం పరబ్రహ్మ స్వరూపం

**వినాయక పూజలో పాల్గొన్న ఏఐటీఎప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరామ్**



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కళ్యాణ్ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినా ఏఐటిఎప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరామ్ చౌహన్. ఈ సందర్బంగా మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల్లో అన్నదానం మహాదానమని అన్నారు.స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏడవ రోజులో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు,కరుణ,కటాక్షాలు, ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్ట ఐశ్వర్యాలు ప్రతి ఒక్కరి పైన ఉండాలని ఆకాంక్షించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్నదానం వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు

# శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**





జగిత్యాల జిల్లా రాయికల్ మండలం పరిధిలోని రామాజీపేట గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్భంగా గణేష్ మండపం వద్ద మహిళలచే మధు శర్మచే భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించగా పూజకు హాజరైన మహిళలందరికీ చుక్క రమాదేవి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది అని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో రావణ సేన యూత్ ఆధ్వర్యంలో గణేషునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని యూత్ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది

# పోలవరం సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నియోజకవర్గ స్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులు

**(ప్రజా గొంతుక న్యూస్ )(.పోలవరం ప్రతినిధి)**



ఈరోజు సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరిగిన కబడ్డీ, కోకో ,వాలీబాల్ ,షటిల్ బ్యాడ్మింటన్, యోగ ,చెస్ ,అథ్లెటిక్స్, పోటీల్లో అండర్ 14 అండర్ 17 బాలబాలికలు క్రీడా పోటీల్లో నియోజకవర్గ స్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులను సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రజానో ఉపాధ్యాయురాలు సిస్టర్ టీనా కొరియా కోర్స్ మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది పీఈటీలు అభినందించారు

# డాక్టర్ పై దాడి చేసిన నిందితుడి అరెస్ట్..

**ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి:**



గురువారం రోజున మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో పెద్దపల్లి కాలేజ్ గ్రౌండ్ ముందు గల శ్రీ సిద్ధార్థ హాస్పిటల్ డాక్టర్ అయినా కొక్కుల రాజేష్ ను చంపే ఉద్దేశంతో కత్తితో దాడిచేసిన ఎండీ . ఖదీర్ హుస్సేన్,(29) చింతల వాడ, పెద్దపల్లి శుక్రవారం రోజున అరెస్టు చేయనైనది. పెద్దపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంపెద్దపల్లి కి చెందిన ఎండీ . ఖదీర్ హుస్సేన్, పండ్ల వ్యాపారం చేస్తూ జీవిస్తాడు. అతని యొక్క చిన్న కూతురైన (7) నేలల వయస్సు గల అబిహ, నంజు తో అనారోగ్యానికి గురై ఈనెల 08న సిద్ధార్థ ఆసుపత్రిలో చేరి ఈనెల 10న డిచార్జ్ అయినది. ఆతర్వాత గురువారం రోజున ఉదయం ఆసుపత్రికి ఇంజక్షన్ కోసం రాగా డాక్టర్ మరియు నర్సు లు ఇద్దరు అబీహ కు వైద్యం అందించి, పరిస్తితి విషమించగా, మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచనా మేరకు కరీంనగర్ లోని స్పర్శ ఆసుపత్రికి తరలించగా మధ్యాహ్నం అందాధా 3.30 గంటలకు, అదే ఆసుపత్రిలో అభిహ మృతిచెందగా, డాక్టర్ మరియు నర్స్ ఇద్దరు నిర్లక్షం గా వైద్యం అందించటం వలనే తన కూతురు చనిపోయిందని కోపంతో డాక్టర్ ని చంపాలనే ఉద్దేశ్యంతో ఖదీర్, కత్తి తీసుకుని డాక్టర్ పై దాడిచేసి గాయపరిచినాడు. నేరస్థుని వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాదీనం చేసుకోనైనది. ఎస్సై తెలిపారు.